మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం - 9 - జూన్ - 2026 : పేజీలు 12

# ధర్మవరం అభివృద్ధిపై మంత్రి సమీక్ష




మిగతా 2లో

**ధర్మవరం అర్బన్, జూన్ 8, మనంన్యూస్ :**
ధర్మవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. స్థానిక కోర్టు హాల్‌లో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్‌తో పాటు

## కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మేలైన పాలన

### గ్రామదట్ల సభలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం జూన్ 8 మనంన్యూస్:** రైతుల భూములపై సర్వాధికారాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. రాయదుర్గం రూరల్ మండల పరిధిలోని గ్రామదట్ల గ్రామంలో సోమవారం మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రైతుల్లో అనేక అనుమానాలు, గందరగోళం కలిగించిందని విమర్శించారు. రైతుల భూములపై వారి హక్కులకు భంగం కలిగేలా ఆ చట్టం ఉందని పేర్కొన్నారు.రైతుల పాస్ పుస్తకాలతో పాటు పొలాల సరిహద్దు రాళ్లపై కూడా అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫోటోలు ఏర్పాటు చేయడం ద్వారా

మిగతా 2లో



# అన్నదాత సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం

**అనంతపురం జూన్ 8 మనం న్యూస్ :**
అన్నదాత సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని, వ్యవసాయ సహకార సంఘాల బలోపేతం, రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణకోరాడు. సోమవారం గార్లదిన్నె మండల కేంద్రంలోని జమ్మలదిన్నె పిఎసిఎస్ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



✦ రైతు అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది ✦ ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘాల బలోపేతం, రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన ( పిఎండిడికేవై ) ద్వారా అనంతపురం జిల్లా వ్యవసాయ రంగానికి గణనీయమైన మేలు చేకూరితోందని, రైతులపై భారం తగ్గించేందుకు యూరియా, డీఏపీ ఎరువులపై కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని, ఏపిఏఐఎం ఎస్ యాప్ ద్వారా ఎరువుల లభ్యత వివరాలను తెలుసుకోవాలని సూచించాడు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అనంతపురం జిల్లాను, ఆంధ్రప్రదేశ్‌ను "ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా"గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని, జిల్లాలో సాగునీటి కాలువల విస్తరణ,



మిగతా 2లో



## స్కూటీపై ప్రయాణం చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



మిగతా 2లో

- నాయకులతో కలిసి స్కూటీపై వెళ్లి అభివృద్ధి పనులను పరిశీలించిన సునీత
- కనగానపల్లి మండల నాయకులకు ఎస్ఐఆర్‌పై అవగాహన
- ప్రతి ఓటు కీలకమే.. ఎవరూ నిర్లక్ష్యంగా ఉండవద్దు
- ఎస్ఐఆర్ పై ఎమ్మెల్యే సునీత క్యాడర్‌కు దిశానిర్దేశ్యం

**అనంతపురం, జూన్ 8 మనంన్యూస్ :**
ఇంధన పొదుపుపై సందేశం ఇస్తూ.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్కూటీపై ప్రయాణించారు. సోమవారం ఆమె పలుఅభివృద్ధిపను లను పరిశీలించారు. అయితే ఎప్ప టిలా వాహనాల్లోవెళ్లకుండాటీడీపీ నాయకులతో కలిసి స్కూటీపై ప్రయా ణం చేశారు.కనగానపల్లిమండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో



# అక్రమాలకు ఉపాధి " నిధి"



- దోచుకున్నోళ్లకు..దోచుకున్నంత
- అవినీతికి కీలకపాత్ర వహిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది
- యతెచ్చాగా వారానికి ఒక్కసారి వసుళ్ల దందా
- చోద్యం చూస్తున్న అధికారులు పాలకులు
- కోట్ల రూపాయల ఉపాధి నిధులు దుర్వినియోగం

**ఆత్మకూరు జూన్ 8 మనంన్యూస్ :**
అధికారుల నిర్లక్ష్యం పాలకుల అలసత్వం కారణంగా ఆత్మకూరు మండలంలో ఉపాధి హామీ పథకంలో యతేచ్చగాఅవినీతిరాజ్యమేలు తుంది కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు నివారించడానికి ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది ఈ పథకం ద్వారా సొంత గ్రామాలలోనే పని కల్పించి ప్రజల జీవన విధానానికి ఆర్థిక వనరుగా ఉపయోగపడేలా చేపట్టింది అయితే మండల ఉపాధి హామీ పథకం అధికారులు సిబ్బంది అక్రమ సంపాదన కోసం ఉపాధి హామీ పథకాన్ని నిధిగా ఎంచుకున్నారు మండలంలో 17 పంచాయితీలు 25 గ్రామాలు ఉన్నాయి చిన్న పంచాయితీ లలో 500 నుండి 1000 లోపు వరకు పెద్ద పంచాయతీలు మేజర్ పంచాయితీలలో 1000 నుండి దాదాపుగా 1500 వరకు కూలీలు పనులకు వెళ్తున్నారు అయితే క్షేత్ర స్థాయి సిబ్బంది అక్రమ సంపాదనకు కీలక పాత్ర వహిస్తున్నారు జాబ్ కార్డులు

మిగతా 2లో

## కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మేలైన పాలన

భూముల యాజమాన్యంపై గందరగోళం సృష్టించారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేసి, రైతుల భూములపై పూర్తి హక్కులను పునరుద్ధరించారని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ప్రతి రైతుకు వారి ఫోటోతో పాటు అధికారిక రాజముద్రలు కలిగిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేస్తున్నామని చెప్పారు. భూమిపై రైతుకు సంపూర్ణ హక్కులు కల్పించిన నాయకుడిగా చంద్రబాబు నాయుడు నిలిచారన్నారు. ప్రజలకు మేలైన పాలన అందించడమే తమ లక్ష్యమని, ప్రజాసేవకు ప్రతిఫలంగా కూలి రూపంలో ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఓటు మాత్రమే తాము కోరుకుంటున్నామన్నారు. ప్రజల ఆదరణ, ఆశీర్వాదాలు, సహకారం ఉంటే మరింత ఉత్సాహంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే కాలవ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుబ హనుమంతు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంత రెడ్డి, కాటా వెంకటేశులు, మాజీ సర్పంచ్ రాజశేకర్ రెడ్డి, బీమాసేన రావ్, క్లస్టర్ ఇంచార్జి వాల్మీకి సిద్ధప్ప,నాగిరెడ్డిపల్లి హనుమంతు, సోము, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం

ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం, అనంతపురం జిల్లా ప్రత్యేకతను దేశ ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించడం ఎంతో గర్వంగా ఉందని, తాడిపత్రి నుంచి గల్ఫ్ దేశాలకు అరటి ఎగుమతులు, జిల్లాలో కోల్డ్ స్టోరేజ్‌ల ఏర్పాటు, త్వరలో కార్గో ఎయిర్‌పోర్టు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రైతాంగానికి మరింత బలం చేకూర్చే దిశగా కృషి చేస్తున్నామని,విశాఖపట్నాన్ని రైల్వే జోన్‌గా అభివృద్ధి చేయడం వంటి కీలక నిర్ణయాలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నాడు.ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార మాజి ప్రతినిధి ఆలం నరసానాయుడు , మాజీ జడ్పీటీసీ రామలింగారెడ్డి , ఇల్లూరు రామాంజినేయులు, మండల కన్వీనర్ పాండు రంగనాయకులు, గేట్ కృష్ణారెడ్డి , నీటి సంఘాల అధ్యక్షుడు శేఖర్, ఏపీసిఓబి బ్యాంకు జిల్లా అధికారులు, గార్లదిన్నె మండల నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### సి.కె.పల్లి సిడిపిఓ కవిత దేవి

**చెన్నేకొత్తపల్లి జూన్ 8 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి ( పుట్టపర్తి ) జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారిని ప్రమీల ఆదేశాల మేరకు చెన్నేకొత్తపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు అర్హత ఉన్న మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ కవితా దేవి సోమవారము ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ నెల 9వ తేదీ నుండి 18వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు చెన్నేకొత్తపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాలలోదరఖాస్తులు పొందిఅక్కడసమర్పించిన రసీదు పొందవలెను. గడువు దాటిన తర్వాత వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవు . సి.కె. పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 25 స్థానాలు ఖాళీగా ఉన్నట్లు సిడిపిఓ తెలిపారు

## అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

### ఐసీడీఎస్ పీడీ ప్రమీల వెల్లడి

**ధర్మవరం అర్బన్, జూన్ 8, మనంన్యూస్ :** ధర్మవరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అర్బన్, రూరల్ పరిధిలో 21 అంగన్వాడీ ఆయా పోస్టులు ఖాళీ ఏర్పడినట్లు ఆ శాఖ శ్రీ సత్యసాయి జిల్లా పీడీ ప్రమీల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్బన్ పరిధిలో 10, రూరల్ పరిధిలో 11 ఆయా పోస్టులు ఖాళీ ఉన్నట్లు వివరించారు. పదో తరగతి చదివి, ఖాళీ ఉన్న ప్రాంత కోడలై ఉండాలనిపేర్కొన్నారు.ఈనెల9 నుంచి18వతేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువుతరువాత వచ్చే దరఖాస్తులనుఎట్టి పరిస్థితుల్లో తీసు కునేది లేదనిస్పష్టంచేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులువెంటనే దరఖాస్తులను ధర్మవర్మలోనిసీడీపీఓకార్యాలయంలోఅందజేసి,రసీదుపొందాలని సూచించారు.

## స్కూటీపై ప్రయాణం చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

1.25 కోట్ల ఎస్.ఎస్.ఏ నిధులతో నిర్మిస్తున్న అదనపు తరగతి భవనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాలలు 12వ తేది నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. పనులు కూడా త్వరితగతిన, నాణ్యతగా ఉండాలన్నారు. అనంతరం కస్తూరిబా బాలికల పాఠశాల నుంచి స్కూటీ పై స్థానిక చెరువు వరకు ప్రయాణించారు. చెరువు మరమ్మత్తు పనులను పరిశీలించారు. వర్షాలు వస్తున్న నేపథ్యంలో పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

**ఎస్ఐఆర్ పై ఎవరూ నిర్లక్ష్యంగా ఉండొద్దు.. ఎమ్మెల్యే సునీత**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి ఎవరూ నిర్లక్ష్యంగా ఉండవద్దని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత క్యాడర్ కు సూచించారు. కనగానపల్లి మండల కేంద్రంలో స్థానిక మండల నాయకులకు ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు, కో కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లతో పాటుమండలముఖ్యనాయకులంతా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐఆర్ కార్యక్రమం గురించి పార్టీ శ్రేణులకు వివరించారు. బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొనే పరిస్థితులు, ఓటరు ధృవీకరణ విధానం, కుటుంబ లింకేజీలు,డ్రాఫ్ట్ జాబితా పరిశీలన, అభ్యంతరాల ప్రక్రియ తదితర అంశాలపై సుదీర్ఘంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఈనెల 15వ తేది నుంచి ప్రారంభమవుతుందని.. క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరూ అప్ర మత్తంగాఉండాలని సూచించారు.ప్రతీ 20-25ఏళ్లకోసారిస్పెషల్ఇన్సెంటివ్ రివిజన్ జరుగుతుందని.. 2002 ఓటర్ల జాబితాను పరిగణనలోకి తీసుకుని స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ప్రక్రియను చేస్తున్నారని తెలిపారు. జులై 14వ తేదీలోగా రెండుసార్లు ఓట్ల మ్యాపింగ్ చేస్తారని వివరించడం జరిగింది. జులై 15 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాల్సి ఉంటుందన్నారు. దీని పట్ల నిర్లక్ష్యంగాఉంటేమనకుసంబంధించినఓట్లు పోయే ప్రమాదం ఉంది. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కూడా సీరియస్ తీసుకుని పని చేయాలని కోరడంతో పాటు పోలింగ్ బూతుల వారిగా ఓటర్ జాబితాలను నాయకులకు అందజేశారు.

## ధర్మవరం అభివృద్ధిపై మంత్రి సమీక్ష



జిల్లా, నియో జకవర్గ స్థాయి అధికారులతో ఆదివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, ముదిగుబ్బ మండలంలోని మొలకవేముల విద్యుత్ ఉపకేంద్రం పనులను వేగవంతం చేయాలని సూచించారు. తాడిమర్రి మండలం పిన్నదరిలో ప్రతిపాదిత 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్ర ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పీఏబీఆర్ కాలువ ద్వారా సాగునీటి విడుదల, హెచ్ఎన్ఎస్-ఎస్ ప్రధాన కాలువను పీఏబీఆర్ కుడి కాలువతో అనుసంధానించే అంశాలపై అధికారులతో చర్చించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నీటి సరఫరా నిర్వహించాలని సూచించారు.ధర్మవరంలో నిర్మాణం పూర్తయిన ఎంసీహెచ్ బ్లాక్‌కు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని, అసంపూర్తిగా ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణాలను త్వరగా పూర్తి






చేయాలని ఆదేశించారు. భూసేకరణ, పరిహారం వంటి అంశాల వల్ల నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. కదిరి గేట్ రైల్వే ఓవర్‌బ్రిడ్జి, గ్రామీణ రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. సమావేశంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమాలకు ఉపాది " నిధి"

ఉన్న వారుకొంతమందిని లోపర్చుకొని మీరు పని చేయకుండా బిల్లులు చెల్లిస్తాము కేవలం ఫోటోకు వస్తే చాలు అని చెబుతూ వచ్చిన బిల్లులో మీకు సగం మాకు సగం అని సిండికేట్ చేసుకున్నట్లు సమాచారం అంతేకాకుండా ప్రస్తుతం ఉపాధి సిబ్బంది ప్రైవేట్ జీవో ఎంచుకున్నట్లు తెలిసింది పనిచేస్తున్న ప్రతి కూలి తప్పనిసరిగా వారానికి ఒకరోజు 200 రూపాయలు ఉపాధి క్షేత్రస్థాయి సిబ్బంది వసుల దందా కొనసాగిస్తున్నట్లు ఉపాధి కూలీలు బహిరంగంగానే చెప్తున్నారు ఇవ్వకుంటే ఏదో రకంగా ఇబ్బంది పెడుతున్నారని కొంతమంది కూలీలు ఆవేదన చెందుతున్నారు సంబంధిత ఉన్నత అధికారులు పర్యవేక్షణకు వస్తే విషయం తెలుసుకున్న మండల ఉపాధి పథకం అధికారులు పథకం ప్రకారం కూలీలకు పనులలో ఎటువంటి అవకతవకలు జరగలేదని అధికారులకు తెలియజేయాలని కూలీలకు ముందుగానే చెబుతున్నారని కూలీలు తెలుపుతున్నారు దీన్నిబట్టి చూస్తే ఉపాధి హామీ పథకంలో అవినీతి ఏ విధంగా జరుగుతుందో అర్థమవుతుంది మండలంలో దాదాపుగా 5000 నుండి 10000 లోపు ఉపాధి కూలీలు పనులు చేసుకుంటున్నారు ఒక్కొక్కరి చొప్పున 200 వసూలు చేసిన వారానికే 20 లక్షలు నెలకు 80 లక్షలు వసూళ్ల దందా కొనసాగుతుంది ఈ ప్రకారం ఒక సీజన్లోనే కోట్ల రూపాయల స్కాంకు పాల్పడుతున్నట్లు ప్రతిపక్ష పార్టీలుఆరోపిస్తున్నారు. ఆత్మకూరు మండల ఉపాధి పథకం అక్రమాలకు అంబాసిడర్ గా మారుతున్న మండల స్థాయి అధికారులకుతెలియకపోవడంశోచనీయం ఉపాధి సిబ్బంది 200 రూపాయలు ఇవ్వాల్సిందే అని ముక్కు పిండి వసూలు చేస్తున్నారని మండల కేంద్రం కు చెందినఓ టిడిపినాయకుడు ఎంపీడీవో తో తెలిపిన సందర్భం ఉంది జిల్లాలోనే ప్రముఖంగా పేరుగాంచిన రాప్తాడు నియోజకవర్గంలోనిఆత్మకూరు మండలంలో ఉపాధి పథకం అధికారులు సిబ్బంది ఇలాంటి అక్రమాలుకు పాల్పడుతున్నారంటే అవినీతి తారాస్థాయిలో ఉన్నట్లు తెలిసింది జిల్లా అధికారులు ఇప్పటికైనాకళ్ళు తెరిచిఉపాధిపనులను సమగ్రంగాపర్యవేక్షించి నిజానిజాలు తెలుసుకొనిఅక్రమాలకు పాల్పడుతున్నవారిపైచర్యలుతీసుకుని ఉపాధినిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని ప్రజలు ప్రతిపక్ష కార్మిక పార్టీలు కోరుతున్నారు

**అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం: ఎంపీడీవో**

ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడినట్లు నిజం నిర్ధారణ అయితే వారిని తొలగించడానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో లక్ష్మి నరసింహ తెలిపారు పనులు పర్యవేక్షిస్తున్నాం మా దృష్టికి వస్తే ఉన్నత అధికారులకు పాలకులకు తెలిపి చర్యలు తీసుకుంటాం

## చిన్నారుల ఆరోగ్య స్థితి - ఎదుగుదల - మానసిక వికాసం అంచనా వేయండి

**హిందూపురం (మనం న్యూస్)** నవచేతన యాప్ పై అంగన్వాడి టీచర్లకు శిక్షణఅంగన్వాడీ చిన్నారుల అభివృద్ధి మైలు రాళ్ల గుర్తింపునకు నవచేతన యాప్ హిందూపురం అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే 0-6సంవత్సరాల లోపు చిన్నారుల అభివృద్ధి మైలు రాళ్లలో ఏర్పడే ఆలస్యాలను ముందుగానే గుర్తించి తగిన సేవలను అందించేందుకృత్రిమ మేధా ఆధారిత నవచేతన యాప్ ఎంతో ఉప యోగపడుతుందనిఐసిడిఎస్సిడిపిఓసుధా వరలక్ష్మి తెలిపారు. సోమవారం దుర్గాబాయి దేశ్ముఖ్ ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహిస్తున్న మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగాఆమె మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య స్థితి, ఎదుగుదల, మానసిక వికాసం వంటి అంశాలను ఖచ్చితముగా అంచనా వేసేందుకు నవచేతన యాప్ రూపొందించబడినదని అన్నారు. పిల్లల్లో జరిగే ఐదు రకాల అభివృద్ధి దశలకు సంబంధించిన స్క్రీనింగ్ ద్వారా మైలురాలలో ఏర్పడే జాప్యాలను గుర్తించి సమయానికి అవసరమైనవైద్య,పోషకాహార ప్రోత్సాహక సేవలనుఅందించవచ్చని వివరించారు. పౌష్టికాహారంతో పాటు సరైన స్టిమ్యులేషన్ అందించినప్పుడే




చిన్నారులసమగ్రఅభివృద్ధి సాధ్యమవుతుందన్నారు శిక్షణా కార్యక్రమంలో భాగంగా డాక్టర్ హిమబిందు సూపర్వైజర్లు శాంతి, సరస్వతి, అనిత నవచేతన యాప్ వినియోగ విధానం, పిల్లల స్క్రీనింగ్ ప్రక్రియ, అభివృద్ధి దశలో గుర్తింపు తదితర అంశాలపై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కలిగించారు. అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు త్వరితగతన పెన్షన్లు మంజూరు చేయండి



### ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు

**సోమందేపల్లి టౌన్ జూన్ 8 మనంన్యూస్ :** 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులు చేనేత పెన్షన్ త్వరితగతంగా మంజూరు అయ్యేలా చూడాలని సోమందేపల్లి తాసిల్దార్ మారుతికి సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలా నారాయణస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు ఎటువంటి పెన్షన్లు మంజూరు చేయడం లేదు. మండల కేంద్రంలో వేలాది మంది చేనేత కార్మికులు ఉన్నా, స్థానికంగా చేనేత మినిస్టర్ ఉన్నా వారి నుంచి చేనేతకు ఎటువంటి లబ్ధి చేకూరడం లేదన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న పింఛన్ల కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారు, గత ప్రభుత్వ హయాంలో సోమందేపల్లి మండలంలో411చేనేతపెన్షన్లు ఉండగా అందులో దాదాపు 200 మందికి గత వైసీపీప్రభుత్వ హయాంలో చేనేత పెన్షన్లు ఇవ్వడం జరిగిం దన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న సందర్భంలో 50 సం వత్సరాలు నిండిన చేనేత కార్మికులకు కంటిచూపు సన్నగిల్లి, చేనేత పనిచేయలేక భవన నిర్మాణ కూలీగా వలస పోవడం, నిర్మాణంలో ఉన్న ఏ ఇంటి వద్దకైనా వెళ్లి పరిశీలన చేస్తే అందులో ఇద్దరు ముగ్గురు చేనేత కార్మికులుఉంటారన్నారు.కావున కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా చేనేత కార్మికుల కష్టాలు తెలుసుకొని 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్లు ఇచ్చేదిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘంమండలసమితినాయకులుదాసరి సుధాకర్, మనుతూరిఈశ్వర్, మాయ కుంట్ల ప్రసాద్, మాయ కుంట్ల నారాయణస్వామి, నిషార్, కోదండ, లక్ష్మీనారాయణ, వడ్డే ఆంజనేయులు పాల్గొన్నారు.

# మడకశిర రెగ్యులర్ తహసీల్దార్‌గా పూజారి ముకుంద



**మడకశిర,జూన్ 08,మనంన్యూస్:** మడకశిర రెగ్యులర్ తహసీల్దార్‌గా పూజారి ముకుంద సోమవారం తన పదవి బాధ్యతలను చేపట్టారు. ధర్మవరం ఆర్డిఓ కార్యాలయంలో డెప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తుండగా తహసీల్దార్‌గా పదోన్నతి పొందడంతో మడకశిర రెగ్యులర్ గా పూజారి ముకుంద ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేయడంతో అయన సోమవారం మడకశిర రెగ్యులర్ తహసీల్దర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాల యంలోని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్,వి ఆర్ఓలు,విఆర్ఏ లు కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలసి ఒక్కొక్కరే పరిచయం చేసుకుని స్వాగతం పలికారు.

# పలువురు వైసీపీ నాయకులను పరామర్శ



### మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ

**గోరంట్ల జూన్ 8 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుల్లెట్ బాబు తల్లి గోవిందమ్మ గుండె సంబంధిత చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ ఆమె స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గోవిందమ్మతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం ఇటీవల జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడిన శిరగంవాడ్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట శివారెడ్డి , కమ్మవారిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ డీలర్ నారాయణరెడ్డి ని వారి నివాసాల్లో మాజీ మంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ స్థానికవైసీపీనాయకులతో కలిసి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో





గోరంట్లమండలవైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.మాజీమంత్రి శంకర నారాయణపార్టీనాయకులు,కార్యకర్తల యోగక్షేమాలు తెలుసుకుంటూ వారికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు

# అమరాపురం నూతన తహసీల్దార్ హనుమంతుకు ఘన సన్మానం

### సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ మండల కన్వీనర్ కృష్ణమూర్తి టిడిపి శ్రేణులు



**అమరాపురం,జూన్ 08,మనంన్యూస్:** అమరాపురం రెగ్యులర్ తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన హనుమంతుకు సోమవారం అమరాపురం సింగల్ విండో అధ్యక్షుడు ఎన్.గణేష్,టిడిపి మండల కన్వీనర్ ఇ.కృష్ణమూర్తిలతో పాటు మండలంలోని టిడిపి శ్రేణులు కలసి శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నాటక సరిహద్దులో ఉన్న అమరాపురం మండల ప్రజలకు,రైతులకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ రెవెన్యూసమస్యలుపరిష్కరానికితమవంతు బాధ్యతగా పరిష్కరిం చాల్సిందిగా వారు కోరారు. స్పందించిన తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరానికి తన వంతు బాధ్యతగా ,తనతో పాటు తమ సిబ్బంది కూడా చురుకుగా పాటుపడుతామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి,గౌడన కుంట చెరువు ఆయకట్ట సంఘంఅధ్యక్షుడు గురుసిద్దప్ప,టిడిపి మండల కార్యదర్శినాగరాజు,మండలడీలర్లసంఘంఅధ్యక్షుడు బంగారుపాళ్యం తిప్పే స్వామి, క్లస్టర్‌కన్వీనర్‌నవీన్‌కుమార్,కోకన్వీనర్లుచెన్నప్ప,దివాకర్‌రెడ్డి, టిఎన్టియుసి కార్యదర్శి మంజునాథ్,నాయకులు రఘు, శకునప్ప,బిఎస్ నాగరాజు పాల్గొన్నారు

# పావగడ మాజీ ఎమ్మెల్యే వెంకట రమణప్పకు ఘన నివాళులు

### – వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**మడకశిర,జూన్ 08,మనంన్యూస్:** పావగడ తాలూకు,హనుమంతనహల్లి గ్రామంలో సోమవారం జరిగిన పావగడ మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ వైకుంఠ సమారాధన కార్యక్రమానికి వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మడకశిర ఇంచార్జీ ఈరలక్కప్ప,బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు,ఎస్ఇసి సభ్యుడు వైసి గోవర్ధన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, తదితరులు హాజరై మాజీ ఎమ్మెల్యే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పెద్దాయన పవిత్రమైన ఆత్మకు శాంతి ప్రసాదించాలని వారు దేవుడిని ప్రార్థించి కోరుకున్నారు. అనంతరం వారు దివంగత మాజీ ఎమ్మెల్యే తనయుడు,పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ తో పాటు కుటుంబ సభ్యులను జూ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.వీరి వెంట వైసిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి, పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, జిల్లా యువజన విభాగ కార్యదర్శి లక్ష్మీనారాయణ, మడకశిర తాలూకా యువజన విభాగ అధ్యక్షుడు శేషాద్రి, పట్టణ కన్వీనర్ ఓం కుమార్,తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తమ్మడేపల్లిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలవకాశం కల్పించండి

### – తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన గ్రామ దళితులు

**అమరాపురం,జూన్ 08,మనంన్యూస్:** అమరాపురం మండలం, పంచాయతీ కేంద్రమైన తమ్మడేపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలవకాశం కల్పించాలని కోరుతూ సోమవారం స్థానిక తహసీల్దార్ హనుమంతుకు మండల ఎంఆర్ పిఎస్ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో తమ్మడేపల్లి గ్రామ దళితులు వినతి పత్రం అందించి విజ్ఞప్తి చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ్మడేపల్లి గ్రామంలో ప్రతి యేట అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరు పుకుంటామన్నారు.కావున విగ్రహం ఏర్పాటుకు స్థలం చూపిస్తే అక్కడ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకుంటామని వారు కోరారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తమ్మడేపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలవకాశంనకు చర్యలు తీసుకొంటామని గ్రామ దళితులకు అయన భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో తమ్మడేపల్లి గ్రామ అంబేద్కర్ యూత్స్ నాయకులు,మాల మహానాడు నాయకులు దళితులు పాల్గొన్నారు.



# అక్రమ మట్టి రవాణాపై అధికారుల మౌనం.. చెరువులు మాయమవుతున్నా చర్యలు శూన్యం!

- మండలంలోని చెరువుల నుంచి యథేచ్ఛగా మట్టి తరలింపు
- ప్రభుత్వ ఆదాయానికి గండి, పర్యావరణానికి ముప్పు



**లేపాక్షి, జూన్ 08, మనం న్యూస్:** లేపాక్షి మండల లోని కంచి సముద్రం గ్రామంలో మరియు మండల పరిధిలోని వివిధ చెరువులలో అక్రమ మట్టి రవాణా రోజురోజుకూ పెరుగుతోంది. చెరువుల నుంచి అనుమతులు లేకుండానే భారీ యంత్రాల సహాయంతో మట్టిని తవ్వి ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.ఈ అక్రమ తవ్వకాల కారణంగా చెరువుల సహజ స్వరూపం దెబ్బతింటుండగా, భూగర్భ జలాలపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా మట్టి రవాణా జరుగుతున్నా రెవెన్యూ, గనులు, పంచాయతీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆరోపిస్తున్నారు.అక్రమ మట్టి తవ్వకాలపై ఇప్పటికే పలుమార్లు వార్తలు వెలువడినా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. అధికారులకు సమాచారం అందించినా క్షేత్ర స్థాయిలోతనిఖీలునిర్వహించకపోవడం, బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.ప్రభుత్వ ఆస్తులైన చెరువులను కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దోచుకుంటుంటే అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే విమర్శలు వినిపిస్తు న్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి, బాధ్యులపై కఠినచర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుతు న్నారు. వార్తలు వస్తున్నాయి. ఫిర్యాదులు వెళ్తున్నాయి. కానీ అక్రమ మట్టి రవాణా మాత్రం ఆగడంలేదు. అధికారులమౌనం వెనుక కారణ మేంటి?“ అనే ప్రశ్న ప్రజల నుంచి వ్యక్తమవుతోంది.



# కర్నాటక ఉప ముఖ్యమంత్రి డాక్టర్ పరమేశ్వర్‌కు శుభాకాంక్షలు

– హలుకూరు కాంతారాజు వైసీ గోవర్ధన్ రెడ్డి జీబి శివకుమార్‌లు



**మడకశిర,జూన్ 08,మనంన్యూస్:** కర్నాటక ఉప ముఖ్యమంత్రి డాక్టర్ పరమేశ్వర్‌కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మడకశిర ఇంచార్జీ ఈరలక్కప్ప, బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతారాజు,ఎస్ఇసి సభ్యుడు వైసీ గోవర్ధన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్ తదితరులు కలసి శుభాకాంక్షలు తెలియజేసారు.కర్ణాటకలో ఇటీవలే జరిగిన కర్నాటక 25వ ముఖ్యమంత్రిగా డికె శివకుమార్ ప్రమాణ స్వీకారం సందర్బంగా కర్నాటక ఉప ముఖ్య మంత్రిగా డాక్టర్ పరమేశ్వర్ బాధ్యతలను చేపట్టిన తర్వాత తొలి సారిగా పావగడకు వచ్చిన సందర్బంగా వైసిపి శ్రేణులు ఆర్ధిక శుభాకాంక్షలు తెలియజేసారు.పావగడ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటరమణప్ప ఇటీవలే మరణించిన విషయం తెల్సిందే.తన స్వగ్రామమైన హనుమంతనపల్లి గ్రామంలో జరిగిన వైకుంఠసమారాధన కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి డాక్టర్ పరమేశ్వర్ ను వైసిపి శ్రేణులు మర్యాద పూర్వకంగా కలసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్బంగా వారు ప్రస్తుత తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మడకశిర నియోజక వర్గంలోని పలువురు వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## ఏపీ ఏఐఎంఎస్ ద్వారా రైతులకుఎరువులు పంపిణీ



**గార్లదిన్నె జూన్ 8 మనంన్యూస్ :** ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు యూరియా అండ్ డిఏపిని రైతులకు అందజేసిన ఏవో సోమశేఖర్ ఈ సందర్భంగా కొత్తగా వచ్చిన ఆప్ గురించి ఏవో మాట్లాడుతూ రైతు యొక్క వివరాలు అప్ద్వారా పరిశీలించి రైతుగత సంవత్సరం ఏపంట వేశారు ఇప్పుడు ఏ పంటవేయబోతున్నారు తెలుసుకొని తనకు రావలసిన మరియు యూరియాడీఏపీని దఫాలవారీగా ఇచ్చేలాగాచర్యలు చేపడుతున్నామన్నారు. గార్లదిన్నెమండలంలో ఉన్న డీలర్లకు యూరియా మరియు డిఏపి అమ్మకాలు ఏపీ ఏఐఎంఎస్ యాప్ద్వారానే జూ రైతులకువిక్రయాలు చేయాలని ఆదేశిం చడం జరిగింది.అలాగే మండలంలోని డీలర్లు అందరికీ కొత్తగా వచ్చిన ఆప్ సంబంధించి శిక్షణకార్యక్రమంనిర్వహించడంజరిగిందని ఏవో సోమశేఖర్ తెలిపారు.



## తహసీల్దార్ హనుమంతుకు ఘన సన్మానం

– టిడిపి క్లస్టర్ కో కన్వీనర్ మంజుతారక్



**అమరాపురం,జూన్ 08,మనంన్యూస్:** అమరాపురం రెగ్యులర్ తహసీల్దార్ గా బాధ్యతలను చేపట్టిన హనుమంతుకు తెలుగుదేశం పార్టీ మండల కో కన్వీనర్ కనకనపల్లి మంజు తారక్ సోమవారం మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి,పూలహారం వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా మంజు తారక్ మాట్లాడుతూ అమరాపురం మండల ప్రజలకు,రైతులకు,ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ తమ తమ సమస్యల పరిస్కారం కోసం వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అటు ప్రభుత్వానికి,ఇటుతహసీల్దార్ కార్యా లయంనకు మంచి పేరు తీసుకుని రావాల్సిందిగా అయన కోరారు. తహసీల్దార్ తో పాటు రెవెన్యూఅధికారులకు,సిబ్బందికి అన్నివిధాలుగా తమవంతు బాధ్యతగా సహకరిస్తామని టిడిపి మండల కో కన్వీనర్ మంజు తారక్ తెలిపారు.

# ధర్మవరం శివారు కాలనీలకు నూతన విద్యుత్ ఉపకేంద్రం



**ధర్మవరం అర్బన్, జూన్ 8, మనం న్యూస్ :** పట్టణ శివారు ప్రాంతాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.3.50 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కెవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ సోమవారం ప్రారంభించారు. పట్టణంలోని 28వ వార్డు ఎల్–1 కాలనీలో ఏర్పాటు చేసిన ఈ ఉపకేంద్రం ద్వారా ఇందిరమ్మ, వైఎస్సార్, ఎల్–1, ఎల్–2, ఎల్–3, ఎల్–4 కాలనీలు, గొల్లవాండ్లపల్లి గ్రామ ప్రజలకు నాణ్యమైన విద్యుత్సరఫరాఅందనున్నట్లుమంత్రి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 15 ఏళ్ళుగా శివారు ప్రాంతాల ప్రజలు లో–వోల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయాలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. 2018లో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఉపకేంద్రం ద్వారా సుమారు 7,500 మంది వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. వీరిలో 600 మంది వ్యవసాయ, 6,900 మంది గృహ, వాణిజ్య వినియోగదారులు ఉన్నారని చెప్పారు. 2.5 కిలోమీటర్ల మేర 33 కెవీ ఫీడర్, నాలుగు 11 కెవీ ఫీడర్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైతులు, కాలనీల ప్రజలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమన్నారు. ధర్మవరం పట్టణంలో విద్యుత్, మంచినీటి సమస్యల పరిష్కారానికి రూ.110 కోట్లతో సమగ్ర ప్రణాళిక రూపొందించామని, తొలి దశలో రూ.4 కోట్లు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఏస్.ఈ. మోసెస్,ఈ.ఈ.ఆపరేషన్.శివ రాములు, ఈ.ఈ. కన్స్ట్రక్షన్ శ్రీధర్, ఏ.ఈ. నాగభూషణ, సిబ్బంది, కూటమి నాయకులు, ఓబులేషు, శ్యామ్, చంద్ర, సతీశ్,రాజారెడ్డి, డోలా రాజారెడ్డి, అనిల్, మహేష్, జమీర్, రమేష్, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.విద్యుత్శాఖఅధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు



# ఓటరు జాబితా సవరణపై అవగాహన కల్పించాలి



**ధర్మవరం అర్బన్, జూన్ 8, మనం న్యూస్ :** ప్రతి అర్హుడైన వ్యక్తి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో సోమవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)–2026 ఓటరు జాబితా సవరణపై నాయకులు, కార్యకర్తలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాది వంటిదని, ఓటరు జాబితాలను పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్–2026 కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మరణించిన వారి పేర్ల తొలగింపు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల నమోదైన పేర్ల సవరణ, నివాస మార్పుల నమోదు, కొత్తగా అర్హతపొందినయువతపేర్ల చేర్పు వంటి అంశాలను ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని, అవసరమైన ఫారాలను స్వీకరిస్తారని చెప్పారు. ఆన్‌లైన్ లో ఎన్వీఎస్పీ పోర్టల్ ద్వారా కూడా వివరాలునమోదుచేసుకునే అవకాశం ఉందన్నారు. పార్టీ తరఫున పనిచేసే బీఎల్ఏ–1, బీఎల్ఏ–2ల బాధ్యతలను వివరించిన మంత్రి, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా మిగలకుండా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని కోరారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు జి.ఎం.శేఖర్, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శిసాకేఓబిలేసు,వివిధమండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అందుబాటులో యెజ్డీ స్క్రాంబ్లర్ 350, బిఎస్ఏ స్క్రాంబ్లర్ 650

**అనంతపురం, జూన్ 8 మనం న్యూస్ :** యెజ్డీ, బి ఎస్ఏలు తమ కొత్త స్క్రాంబ్లర్స్ రీటైల్ విడుదలను ప్రకటించాయి, అవి ఇప్పుడు హైదరాబాద్ తమ అధీకృత డీలర్ షిప్స్ లో లభిస్తున్నాయి. నగరాల్లో సౌకర్యవంతంగా, జాతీయ రహదారులపై స్థిరంగా ట్రయల్స్ లో ఉత్తేజకరంగా ఉండే వాహనం కోసం పరిశీలిస్తున్న రైడర్ కోసం, అసలైన స్క్రాంబ్లర్ వారసత్వం ఉన్న బ్రాండ్స్ వేరు ధరల్లో రెండు విలక్షణమైన మోటార్ సైకిల్స్ ను అందిస్తున్నాయి. యెజ్డీ స్క్రాంబ్లర్ 350, బిఎస్ ఏ స్క్రాంబ్లర్ 650లు ప్రత్యేకంగా రూపొందించిన పవర్ ట్రైయిన్స్ తో పాటు శక్తి




వంతమైన, ఆకర్షణీయమైన డిజైన్ ను కలిగి ఉన్నాయి.భారతదేశపు తేలికైన 350 సిసి స్క్రాంబ్లర్, చురుకైన యెజ్డీ స్క్రాంబ్లర్ లు పట్టణంలో ప్రయాణించడానికి, వారాంతాల్లో విహారాల కోసం తీర్చిదిద్దబడ్డాయి. కొత్త క్విడ్–కూల్డ్ కటార్ ఇంజన్ అనేది మోటార్ సైకిల్ యొక్క క్రియాత్మక, నిర్మాణాత్మక కేంద్రం. శక్తివంతమైన టార్క్–నుండి బరువు నిష్పత్తితో, ప్రతిస్పందించే పనితీరుతో, ఇది రూ. 1,99,950 పరిచయ ధరతో ప్రారంభమవుతోందని అనుపమ్ థరేజా, సహ–స్థాపకులు, క్లాసిక్ లెజెండ్స్ తెలిపారు.4 సంవత్సరాలు/50,000 కిమీ స్టాండర్డ్ వారంటీ6 సంవత్సరాల వరకు పొడిగించబడిన వారంటీ ఎంపికలుఒక ఏడాది వరకు రోడ్డు సైడ్ సహాయం దేశవ్యాప్తంగా 400 ప్లస్ సేల్స్, సర్వీస్ టచ్ పాయింట్స్ ను మద్దతు చేస్తుందన్నారు.

# పిఎండిఎస్ వల్ల రైతులకు చాలా ఉపయోగాలు...

ప్రాజెక్ట్ మేనేజర్ లక్ష్మణ నాయక్



**సింగనమల జూన్ 8 మనంన్యూస్ :** సింగనమల మండల పరిధిలోని నాగులగుడం తాండ గ్రామంలో కుళ్లాయి స్వామి నాయక్ మరియు సోదనపల్లి గ్రామంలో ప్రసాద రెడ్డి అనే రైతు పొలంలో నాయన వారి పల్లి గ్రామంలో విశ్వనాథ్ అనే రైతుకి గోవిందరాయుని పేట గ్రామంలో సుకన్న పొలం లో 5 ప్రధాన పంటలు మరియు 25 రకాలు బయోడైవర్సి పంటలు వేయడం జరిగింది 30 ఎకరాలలో పీఎండ్స్ సోయింగ్ చేయడం జరిగింది పిఎండిఎస్ వల్ల లాభాలు భూమిలో కర్బన శాతం పెరుగుతుంది నేలలో తేమ ఎక్కువ ఉంటుంది పంటలో బెట్ట నుండి కాపాడుతుంది దీనివలన భూమిలో సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయి వానపాముల సంఖ్య పెరుగుతుంది భూమి స్పాంజ్ లాగా భూమి లోనే నీటి నిలువ సామర్థ్యం పెంచుతుంది చీనీ తోటలో దానిమ్మ తోటలో పిఎండిఎస్ వేయడం వల్ల చెట్లు బెట్ట పోకుండా వేపుగా పెరుగుతాయి పిఎండిఎస్ వల్ల చాలా ఉపయోగం ఉండడం వల్ల



రైతులు ఎక్కువమంది సోషల్ తెలుగు మొగ్గు చూపుతున్నారు విస్తీర్ణము రోజురోజుకు పెరుగుతూ ఉండడంవలన పకృతి వ్యవసాయంలో పిఎండిఎస్ రైతులకు చాలా ఉపయోగాలు ఉన్నాయి ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ పకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ఇన్చార్జి రామచంద్ర ఐసిఆర్పిలు టీఐసిఆర్పిలు రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది

# రైతు కన్నీరు పెట్టుకున్నా.. కనకరించని శ్రీ చైతన్య విద్యాసంస్థలు

- రూ.50 వేలు కడితేనే విద్యార్థులకు కాట్.. ▪ కలెక్టర్‌ను కోరిన ఏఐఎస్బీ వినతి
- కలెక్టర్ సార్.. శ్రీచైతన్య విద్యాసంస్థల మాఫియా నుండి విద్యార్థులను, తల్లిదండ్రులను రక్షించండి



**అనంతపురం, జూన్ 8 మనంన్యూస్ :** ఫీజుల కోసం విద్యార్థి తల్లిదండ్రులను వేధిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వీ కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాపిరెడ్డిపల్లి పృథ్వీ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లావ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా పాఠశాలలు నడుపుతున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తూవిద్యార్థితల్లిదండ్రులు మభ్యపెట్టి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండాముందుగా విద్యార్థులకు కాట్ కావాలంటే.. శ్రీ చైతన్య విద్యాసంస్థలకు రూ.50 వేలు చెల్లించాలని విద్యార్థులను విద్యార్థి తల్లిదం డ్రులను భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. జిల్లాలో వర్షాలు లేక సరైన పంటలు పండక అరకొరగా పండిన పంటలకు కనీస గిట్టుబాటు ధరలు లేక అనంతపురం రైతులు, ప్రజానీకం విలవిలలాడుతుంటే.. శ్రీ చైతన్య విద్యాసంస్థలు మాత్రం మీ రైతు కష్టాలు, మీ బాధలు మాకు అవసరం లేదు.. రూ.50వేలు ముందుగానే ఫీజు చెల్లిస్తేనే.. కాట్ఇస్తాంఅంటూ విద్యార్థులను విద్యార్థి తల్లి దండ్రులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారన్నారు. రైతు కన్నీరు పెట్టుకున్నా.. శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం మాత్రం విద్యా సంవత్సరం ప్రారంభం కాకనే రూ.50 వేలు ఫీజు కట్టాలని విద్యార్థి తల్లిదండ్రులను వేధిస్తున్నారన్నారు. కావున శ్రీచైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం శివారులో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నూతనంగా నిర్మిస్తున్న భవనాలు ఇంకా పనులు జరుగుతున్నాయని, ఆ భవనాలకు విద్యశాఖ అధికారులు షిఫ్టింగ్ పర్మిషన్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వ నిబంధనలు పాటించని శ్రీ చైతన్య విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకొని అనంతపురం జిల్లాలోని విద్యార్థులను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్బి నగర అధ్యక్షుడు ఇంతియాజ్, నగర ప్రధాన కార్యదర్శి గౌతమ్, మనోజ్ చందు తదితరులు పాల్గొన్నారు.

# 309 మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ



**ధర్మవరం అర్బన్, జూన్ 8, మనం న్యూస్ :** రైతుల భూములపై సంపూర్ణ హక్కులను పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండలంలోని సుబ్బారావుపేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని 309 మంది రైతులకు పాస్‌పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ స్వామిత్వ పథకం కింద డ్రోన్ సాంకేతికతతో గ్రామాల రీ-సర్వే నిర్వహించి భూముల సరిహద్దులను ఖచ్చితంగా గుర్తిస్తున్నట్లు తెలిపారు. దీంతో భూవివాదాలకు అడ్డుకట్ట పడటంతో పాటు రైతులకు న్యాయబద్ధ హక్కులు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. క్యూఆర్ కోడ్‌విధానం ద్వారా భూమి వివరాలను సులభంగా తెలుసుకునేఅవకాశం కల్పించామని చెప్పారు. ధర్మవరంనియోజకవర్గంలోవిద్యుత్‌రంగ అభివృద్ధికి ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద రూ.56.58 కోట్లతో పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ విద్యుత్ సరఫరా మెరుగుదలకు రూ.3.44 కోట్లతో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, చిగిచెర్ల వద్ద రూ.36.99 కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణం జరుగుతోందన్నారు. జల్ జీవన్ మిషన్ కింద ధర్మవరం మండలంలో రూ.9.95 కోట్లతో తాగునీటి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ రహదారుల అభివృద్ధికి పలు రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో ఏరియా ఆసుపత్రి అభివృద్ధి,ఆయుర్వేదకళాశాల, డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ధర్మవరం రూరల్ మండలానికి చెందిన 120 మందికి రూ.1.71 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు మంత్రి తెలిపారు.కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచిలకం మధుసూదన్‌రెడ్డి, ఎమ్మార్వో సురేష్, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# రెవెన్యూ కార్యదర్శి మృతిపై...రెవెన్యూ ఉద్యోగుల ఆవేదనాభరిత నిరసన



**పెనుకొండ జూన్ 8 మనంన్యూస్ :** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ స్వర్ణ వార్డు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వార్డు రెవెన్యూ కార్యదర్శి షేక్ మహమ్మద్ హుస్సేన్ అధిక పని భారం, మానసిక ఒత్తిడి కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై రాష్ట్ర రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీపిలుపుమేరకు సోమవారం పెనుకొండ మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వే సహాయకులు, గ్రామ రెవెన్యూ సహాయకులు భూ సర్వేలు, వెబ్‌ల్యాండ్ నిర్వహణ, మ్యుటేషన్లు,ఈ-కేవైసీ, ప్రజాఫిర్యాదుల పరిష్కారం, ఎన్నికల విధులు, ప్రత్యేకడ్రైవులు తదితర అనేక బాధ్యతలను పరిమిత సిబ్బందితో నిర్వహించాల్సి వస్తోందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి, ఉద్యోగులపై ఉన్న పని భారాన్ని తగ్గించాలని, మానసిక ఆరోగ్య పరి రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అలాగే షేక్ మహమ్మద్ హుస్సేన్ మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉన్నతాధికారులనురెవెన్యూఉద్యోగులుకోరారు.కార్యక్రమంలోవీఆర్వోలు బషీర్, రమేష్,గంగన్న,బాలపెద్దన్న,అశోక్,యశస్విని,రామంజి,సర్వేయర్లుహరీష్, గోవర్ధన్,సౌమ్య,వీఆర్ఏలుఅంజనప్ప,తిమ్మయ్య,రాజేశ్వరి,నరసప్ప పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై టీడీపీ నాయకులకు అవగాహన

**ధర్మవరం అర్బన్, జూన్ 8, మనం న్యూస్ :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ధర్మవరం రూరల్ మండలానికి చెందిన క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, కో-క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, వార్డు అధ్యక్షులు, గ్రామ కమిటీ ప్రతినిధులు, బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్ మహేష్ చౌదరి మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన విధివిధానాలను నాయకులకు వివరించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. సమావేశంలో గొట్లూరు సింగిల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు, మండల కన్వీనర్ లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి విజయసారథి, మాజీ మండల కన్వీనర్ గొట్లూరు శ్రీనివాసులు, రాంపురం శ్రీనివాసులు,తెలుగుమహిళనాయకురాలు వెంకటలక్ష్మమ్మ, విజయ్ చౌదరి, జంగం నరసింహులు, ఏలుకుంట్ల రమణ, పోతుకుంట రవి, దలవాయి కుళ్లాయప్ప, అదేప్ప, మల్లేనిపల్లి చంద్రతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెండేళ్లు గడిచినా.. ఎస్సీ సంక్షేమ పథకాలు అమలు ఎప్పుడు ?

– ఎల్ ఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందల రమేష్



**అనంతపురం, జూన్ 8 మనంన్యూస్:** రాష్ట్ర కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా.. ఎస్సీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా జాప్యం తగదని ఎల్ ఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందల రమేష్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ సంక్షేమ 27 పథకాలను రద్దు చేస్తే.. వాటిని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పునరద్ధిస్థామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం అత్యంత దౌర్భాగ్యమన్నారు. గత ప్రభుత్వం ఎస్సీల పట్ల ఎలా అవలంభించిందో..అదే తరహాలోరాష్ట్ర ప్రభుత్వంఅవలంభిస్తోందన్నారు. అదే విధంగాఎస్సీసబ్‌ప్లాన్ నిధులను పటిష్టంగా అమలు చేయకుండా ఆ నిధులను పక్కదారిమళ్ళించిన విధానాన్నితీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ లకు నిధులు కేటాంచి 27 పథకాలను అమలు చేస్తూ.. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పటిష్టంగా అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.కార్యక్రమంలోనాయకులుఖాజా,పవన్,కురుగుంట సోము శేఖర్,గోపాల్,మహేష్,సుధాకర్,సురేష్,నగేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జిరిగేపల్లి శ్రీ అమ్మాజీ మాత దర్శనం

– హలుకూరు కాంతరాజు కెఎన్ పల్లి సురేష్‌లు



**రొళ్ల,జూన్ 08,మనంన్యూస్:** రొళ్ల మండలం,జిరిగేపల్లి గ్రామంలో వెలసిన కుంచిటిగర వక్కలిగర జిరిగే గోత్రంనకు చెందిన వారి ఇంటి దేవత శ్రీ అమ్మాజీమాత (శ్రీ జిరిగేళమ్మ) ను సోమవారం వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కుంచిటిగర సంఘం మాజీ గౌరవ అధ్యక్షుడు హలు కూరు కాంతరాజు,తెలుగుదేశం పార్టీ రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి,కుంచిటి గర సంఘం నాయకుడు కెఎన్ పల్లి సురేష్ తదితరులు కలసి శ్రీ అమ్మాజీ మాతను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు అమ్మ వారికి ప్రత్యేక పూజలను జరిపించారు.మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు.అనంతరం దేవస్థానం పూజారప్ప వారికి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.శ్రీ అమ్మాజీ వారి ప్రసాదం అందించి ఆశీర్వదించారు.అనంతరం వారు శ్రీ అమ్మాజీ అన్న ప్రసాదంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కుంచిటిగర సంఘం నాయకులు మాజీసర్పంచ్‌దొక్కలపల్లినటరాజు,ముత్తేపల్లిగురునాథ్‌గౌడ,కోడిపల్లి కామరాజు,శంకరగల్లుచేతన్‌గౌడ,తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ధర్మవరం తహసీల్దార్‌గా దేవరాజ్ బాధ్యతల స్వీకరణ

**ధర్మవరం అర్బన్, జూన్ 8, మనంన్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ధర్మవరంతహసీల్దార్‌గాబదిలీపై వచ్చిన ఎస్. దేవరాజ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోజరిగిన కార్యక్రమంలో అధికారులు,సిబ్బందిఆయనకు పుష్పగుచ్ఛాలుఅందజేసిశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవరాజ్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణ, రూరల్ ప్రాంతాల ప్రజలకు ఎల్లప్పుడూఅందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అధికారులుసురేష్‌బాబు,ఈశ్వరయ్యతోపాటుకార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.



# రైతన్నల అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

– టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కెవెన్ పల్లి సురేష్



**మడకశిర,జూన్ 08,మనంన్యూస్:** రైతన్నల అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ద్యేయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కెవెన్ పల్లి సురేష్ తెలిపారు.కెవెన్ పల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన రైతులకు కొత్తగా మంజూరైన భూమి హక్కుల పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి అయన హాజరై రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల బాగోగుల కోసం రైతులు పట్టా భూములు అన్యాక్రాంతం కాకుండా స్పష్టంగా రీ సర్వే జరిపించి కొత్తగా భూమి హక్కు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసి రైతులకు భద్రత,భరోసా కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ రాంబుపాల్ రెడ్డి,సర్వేయర్లు,విఆర్ఓలు టిడిపి నాయకులు గిరే తిమ్మప్ప,శ్రీధర్,గిరీష్ తదితరులు,రైతులు పాల్గొన్నారు.

## చాకలి రామకృష్ణ హత్య హేయమైన చర్య

ఖండించిన వైసీపీ రజక విభాగం జిల్లా అధ్యక్షుడు రమేష్



**చిలమత్తూరు, జూన్ 08, మనం న్యూస్** : మండల పరిధిలోని మరసలపల్లి పంచాయితీ, భూమయ్యగారిపల్లిలో జరిగిన చాకలి రామకృష్ణ హత్య చాలా దారుణమని వైసీపీ రజక విభాగం జిల్లా అధ్యక్షుడు రమేష్ ఖండించారు. ఏవైనా వివాదాలు ఉంటే సామరస్యపూర్వకంగా పరిష్కరి ంచుకోవాలి గానీ, మారుణాయుధాలతో దాడి చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, రాజకీయాలకు అతీతంగా దర్యాప్తు చేయాలని డిమాండ్చేశారు.అధికారపార్టీఒత్తిడులకు ప్రభావం కాకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. నిజానిజాలను నిగ్గు తేల్చి బాధిత కుటుంబానికి న్యాయంచేయాలని తమ పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ తరుపున డిమాండ్ చేశారు.

## కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహణ

**ధర్మవరం అర్బన్, జూన్ 8, మనంన్యూస్** : పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ సమీపంలోని జివి ఈజెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మల్టీ స్టార్ బుడో కాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. అకాడమీ కోచ్ ఎస్. ఇనాయత్ భాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.గ్రేడింగ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన సుమారు 60 మంది విద్యార్థులు ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, పర్పుల్, బ్రౌన్ బెల్టులకు అర్హత సాధించారు. 13 మంది విద్యార్థులు బ్లాక్బెల్ట్ సాధించడం విశేషం. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంద జగన్నాథం, సంద సరోజ, సంద జ్యోతి, పాఠశాల పీడీ స్వరూప, కదిరి సీనియర్ కరాటే మాస్టర్ అక్బర్ అలీ హాజరై విద్యార్థులకు బెల్టులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వంటి క్రీడలు ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలు కరాటేనేర్చుకోవడం ద్వారాఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొం దించుకోవచ్చున్నారు.బ్లాక్బెల్ట్ సాధించిన విద్యార్థుల్లో హెచ్.హేమంత్, కె.కాంక్ష, వి.సింధు,జి.యువసంధ్య,ధన్యశ్రీరెడ్డి, మనీష్చంద్ర, దీపిక చంద్ర, కె.సాత్విక్, ఎస్.ఖాసింవలి, లిఖి, వై.మోహన్రెడ్డి, కె.అరవింద్, కంభం తాత్విక ఉన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.



# మడకశిరలో వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా అభినందన సభ

రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులకు ఘన సన్మానం



**మడకశిర,జూన్ 08,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో సోమవారం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైసిపి రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులకు అభినందనలు సభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఇటీవలే కాలంలో మడకశిర పట్టణం,మండలంనకు చెందిన వారికి రాష్ట్ర,జిల్లా,పట్టణ,మండల స్థాయిలో వైసిపి పార్టీ పదవులు పొందిన వారందరు కలసి గోవర్ధన్ రెడ్డి నివాసంలో వైసిపి మడకశిర ఇంచార్జీ ఈరలక్కప్ప, వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు వైసీ గోవర్ధన్ రెడ్డి,బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు,జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్ తదితరులకు కొత్తగా పార్టీ పదవులు పొందిన వారు కలసి తలపాగా పెట్టి,శాలువా కప్పి,పూల హారాలు వేసి ఘనంగా సన్మానించారు.కృతజ్ఞతలు తెలియజేసారు. అదే విదంగా వారు కూడా పదవులు పొందిన వారికి శాలువా కప్పి పూల మాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొత్తగా పార్టీ పదవులు పొందిన వారువైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు నగేష్, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. వసీమ్ బేగ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధను, పట్టణ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు రఘునందన్, వికలాంగుల సంఘం పట్టణ అధ్యక్షుడు జబీ ఉల్లా,నూతనంగా పదవులు పొందిన నగేష్, వసీమ్ బేగ్, ధను, రఘునందన్, జబీఉల్లా, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, మండల కన్వీనర్ కళ్ళుమరి శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓంకుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, కార్యదర్శి రంగనాథ్, జిల్లా యువజన విభాగం కార్యదర్శి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు శేషాద్రి, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు సికిందర్, పట్టణ ఉపాధ్యక్షుడు గోపి, పట్టణ మహిళా అధ్యక్షురాలు అంజలి,పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు శ్రీ హరి, పంచాయితీ రైతు సంఘం అధ్యక్షుడు నారాయణ గౌడ్, వైఎస్ఆర్సిపి నాయకులు నరసింహప్ప, వసంత్, ముత్యాలప్ప, రాజశేఖర్, విజయ్, అనురాధ, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తి దారుణ హత్య

▪ భూ వివాదమే కారణం ▪ మరో వ్యక్తికి గాయాలు



**చిలమత్తూరు, జూన్ 08, మనం న్యూస్ :** చిలమత్తూరు మండలంలో ఘోరం జరిగింది. భూ వివాదంలో జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి చనిపోగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. భూ వివాదమే కారణం. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం... మండల పరిధిలోని మరసలపల్లి పంచాయతీ, భూమయ్యగారిపల్లి గ్రామానికి చెందిన చాకలి రామచంద్రకు, ఎస్. ముద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చాకలి శివప్పకు కొంత కాలం నుంచి భూ వివాదం నడుస్తోంది. భూ రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా భూమికి సంబంధించిన విషయంలో సోమవారం ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో ఎస్. ముదిరెడ్డిపల్లికి చెందిన చాకలి శివప్ప కొడవలితో చాకలి రామచంద్ర, చాకలి రామకృష్ణపై దాడి చేసినట్లు





స్థానికులు తెలిపారు.ఈ దాడిలో రామకృష్ణ (52) తలకు బలంగా తగిలింది. వెంటనే గ్రామస్థులు, బంధువులు 108 ద్వారా అస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందారు. మరోవైపు రామచంద్ర చేతికి గాయం కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతిని భార్య రాధ పోలీసులకు ఫిర్యాదు చేసింది. హిందూపురం డీఎస్పీ మహేష్, రూరల్ సీఐ జనార్దన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు.

# డిఎస్సీ 2025 అక్రమాలపై విచారణ జరపాలి

▪ బాధితులకు న్యాయం చేయాలి ▪ పసలూరి ఓబిలేసు డిమాండ్



**అనంతపురం జూన్ 8 మనం న్యూస్ :** ఉపాధ్యాయ నియామకాల కోసం డిఎస్సీ 2025 పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీ, అక్రమాలపై విచారణ జరపాలని వైఎస్ఆర్ సిపి ఎస్సీ సెల్ అర్బన్ నియోజక వర్గం అధ్యక్షులు పసలూరి ఓబిలేసు డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కు విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పసలూరి ఓబిలేసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీలో జీవోలు మార్చి వారికి కావాల్సిన వారికి పరీక్షల రాయకుండానే ఉద్యాగాలు యిచ్చారని పేర్కన్నారు. తద్వారా రిజర్వేషన్ వర్గాలు అన్యాయం చేశారని వాపోయారు. ప్రశ్నాపత్రం తయారీ నుంచి పరీక్షలకు అక్రమాలు జరిగాయని వాటిపై నిశితంగా సిబిఐ చేత విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నష్టపోయిన నిరుద్యోగులకు న్యాయం చేయకపోతే పోరాటాన్ని బలోపేతం చేస్తామని హెచ్చరించారు.వీటిపై విద్య శాఖ మంత్రి లోకేశ్ సమాధానం చెప్పాలన్నారు.ఈ కార్యక్ర మంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి జగ్గుల శ్రీనివాసులు, ఉరవకొండ నియోజక వర్గం అధ్యక్షులుఅక్కులప్ప,నాయకులులబ్బే ముత్యాలప్ప, సాకే శోభన్ కుమార్, అంజలి,శోభ, యాకోబ్, ఓబుళపతి,రామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భూమిలోకి వెళ్ళనివ్వకుండా దాడులు చేస్తున్నారు

▪ రక్షణ కల్పించి న్యాయం చేయండి ▪ జిల్లా కలెక్టర్కు రైతు లక్ష్మిరెడ్డి వినతి

**అనంతపురం , జూన్ 08 మనం న్యూస్ :** అనంతపురంరూరల్ మండలం కొడిమి గ్రామానికి చెందిన డొక్కా నాగమ్మ డొక్కా రామయ్య ల కుమారులు నాగార్జున, కుల్లాయి స్వామి, శివయ్యలు.. కొడిమి గ్రామ పంచాయతీ కొడిమి గ్రామం సర్వేనెంబర్ 178/4ఇ1ఇలో 2 ఎకరాల 79 సెంట్లు గల మా తాతలు కాలం నుంచి సాగు చేసుకుంటున్న. భూమిలోకి వెళ్ళనివ్వకుండా దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారని బాధిత రైతు పుల్లికంటి లక్ష్మిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో రైతు పుల్లికంటి లక్ష్మిరెడ్డి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్కు వినతిపత్రం అందజేసి మొరపెట్టుకున్నారు. పై సర్వే నెంబర్ 178/4ఇ1ఇ లో రెండు ఎకరాల 79 సెంట్లు భూమికి సంబంధించి ఆన్లైన్ వన్ బి అడంగల్ పత్రాల ఉన్నాయని, ఏడిసిసి బ్యాంకులో మార్ట్ గేజ్ లోను కూడా తీసుకున్నామని, గ్రామ వీఆర్వో సర్వేర్ ల సమక్షంలో భూమిని సర్వే చేయించుకోవడం జరిగిందని.. భూమిలో సాగు చేసుకోవడానికి కోర్టు ఇంజక్షన్ ఆర్డర్కూడా ఇచ్చిందని, అయితే కొడిమి గ్రామానికి చెందిన డొక్కా నాగమ్మ భర్త డొక్కా రామయ్య కుమారులు డొక్కా నాగార్జున, కుల్లాయ్ స్వామి,



శివ లు భూమిలోకి వెళ్ళనివ్వకుండా అడ్డుపడుతూ చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వారిపై చర్యలుతీసుకొనిరక్షణకల్పించి న్యాయం చేయాలని బాధిత రైతు పుల్లికంటి లక్ష్మిరెడ్డి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీకు మొరపెట్టుకున్నారు.

## 13న అగ్రహారంలో శ్రీ కెంపేగౌడ విగ్రహప్రతిస్టాపన

### రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ పాండుకు ఆహ్వానం



**రొళ్ల,జూన్ 08,మనంన్యూస్:** ఇదే నెల 13న శనివారం అమరాపురం మండలం, పంచాయతీ కేంద్రమైన అగ్రహారంలో శ్రీ కెంపేగౌడ విగ్రహంను ప్రతిస్థాపన చేయనున్నట్లు అమరాపురంమాజీఎంపీపీ,టిడిపి మండల కన్వీనర్ ఇ.కృష్ణమూర్తి తెలిపారు.దీనిలో భాగంగానే రొళ్ల మండలం, వన్నారనపల్లిలో సోమవారం రాష్ట్రకుంచిటివక్కలిగరాసాధికారకన్వీనర్‌విఎం పాండురంగప్పను మర్యాదపూర్వకంగా కలసి విగ్రహంప్రతిష్టకార్యక్రమానికిహాజరు కావాల్సింది ంగా ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వా నించారు.ఈ కార్యక్రమంలో అగ్రహారం గ్రామం కుంచిటివక్కలిగర నాయ కులు ధనుంజయ,ఈరన్న పాల్గొన్నారు.

## కేతి బచావో అభియాన్ కార్యక్రమం



**ఆత్మకూరు జూన్ 8 మనంన్యూస్ :** మండల కేంద్రం ఆత్మకూరు పంపనూరు గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేతి బచావో అభియాన్ కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు కార్యక్రమానికి కేంద్రం నుండి వచ్చిన వ్యవసాయ అధికారి రుమానా బేగం హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల భూసార పరీక్షల ఫలితాలకు అనుగుణంగా ఎరువులు వినియోగించాలని సూచించారు అలాగే నేల సారాన్ని పెంపొందించేందుకు జీవన ఎరువులు పచ్చిరొట్ట ఎరువులను విరివిగా ఉపయోగించాలని రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్ర మంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి రుమానా బేగంతో పాటు మండల వ్యవసాయ అధికారి జ్యోతి విజయ్ కుమార్ విస్తరణాధికారి అక్కమ్మ రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## బాలల సంక్షేమం కోసం బాల సధనం సేవలు

### రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి



**మడకశిర,జూన్ 08,మనంన్యూస్:** బాలల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న బాల సధనం సేవలను అవసరమైన కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ డి. శ్రీనివాసమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అనాథ,అర్ధనాథ,నిరుపేద బాలల భవిష్యత్ కు ఇది ఒక మంచి వేదికగా నిలుస్తుందన్నారు.ఉచిత ప్రభుత్వ బాలి కల వసతి గృహం,హిందూపురం లోని వాసవి విన్నర్స్ పాఠశాల దగ్గర గల బాల సధనంలో సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ బాలసధనంలో తల్లీతండ్రి లేని బాలికలు,తల్లీ తండ్రిలలో ఒకరు లేకున్న ఆడపిల్లలు,నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లలకు బాల సధనం ఎంతగానో దోహద పడు తుందన్నారు.వారి కోసమే ప్రభుత్వ ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఉచిత విద్య,వైద్య ట్యూషన్,ఆహ్లాద కరమైన వాతావరణం ,ఆటలు,లైబ్రరీ, వసతులతో పాటు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. అన్ని కులాలు,మతాలు వారికి ప్రవేశం కలదన్నారు. 6సంవత్సరములు నుండి 11సంవత్సరాలు గల ఆడపిల్లలకు మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు. ఈ బాల సధనం నందు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యాభ్యాసం నేర్పడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయాన్నారు. కావునఅర్హత ఉన్న ప్రతిబాలికలు ఈ సదావకాశంను సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాల్సిందిగా శ్రీనివాసమూర్తి కోరారు.మరిన్ని సమాచారం కోసం 9182667112 నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాల్సిగా అయన తెలిపారు.

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

### ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం జూన్ 8 మనం న్యూస్:** పట్టణంలో తాగునీటి సరఫరా మెరుగుపరచడంతో పాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పలు కీలక చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. రాయదుర్గం పట్టణంలోని 29వ వార్డు పరిధిలో శుద్ధిచేసిన తాగునీటి సరఫరాను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు నిరంతరా యంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అమృత్2 పథకం కింద సుమారు రూ.78 కోట్ల వ్యయంతో చేపట్టనున్న తాగునీటి ప్రాజెక్టు పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత శివారుకాలనీలతోసహా పట్టణం లోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటివరకు మంచినీటి సౌకర్యం అందని 27, 28, 29 వార్డు లోని పలు ప్రాంతాలకు నేటి నుండి మంచినీటి సరఫరా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కనేకల్ రోడ్డు నుంచి శాంతినగర్ వరకు రూ.30 లక్షల వ్యయంతో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈపైప్‌లైన్ వల్లనీటి సరఫరా సామర్థ్యం పెరగడంతో పాటు నిల్వ ట్యాంకులు నిండేందుకు పట్టే సమయంలో సుమారు మూడు గంటల మేర ఆదా అవుతుందని తెలిపారు. అందువల్ల మూడు వార్డుల్లో రూ. పాతిక లక్షలతో పైపులైను, రోడ్డు మరమ్మత్తులు చేస్తున్నామన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మరిన్ని గృహాలకు కొత్త కొళాయి కనెక్షన్లు మంజూరు చేసే అవకాశం కూడా ఏర్పడిందన్నారు. రాయదుర్గం పట్టణ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అమృత్2 ప్రాజెక్టుపూర్తయినతర్వాతపట్టణప్రజలకు నాణ్యమైన తాగునీరు అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మాజీ కౌన్సిలర్ బళ్లారి జ్యోతి, మాజీ చేనేత డైరెక్టర్ టశీకశాల హనుమంతు, క్లస్టర్లు పోరాళ్లపురుషోత్తం, ఇనాయత్, వేణు,కొండాపురం శ్రీనివాసులు, పై తోట రామంజి,గుద్దిటి లోకేష్, బండి భారతి, ప్రశాంతి,దబ్బిడి శివ, డాక్టర్ ఛన్నవీర ,మంత సీన,కంబ్లీ రాజశేకర్ పాల్గొన్నారు

## తుంపర్తి కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి



**ధర్మవరం అర్బన్, జూన్ 8, మనంన్యూస్ :** పట్టణంలోని తుంపర్తి కాలనీలో నెలకొన్న ప్రాథమిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్ఎస్‌పీ నాయకులు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో ఈ వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్‌పీ రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర మాట్లాడుతూ తుంపర్తి కాలనీలో సుమారు 1,500కు పైగా కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ కనీస మౌలిక వసతుల కొరతతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారనితెలిపారు. కాలనీలో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ రేషన్ దుకాణం, తాగునీటి సౌకర్యం, ఆరోగ్య సేవలు తదితర సదుపాయాలు లేక పోవడం వల్ల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు.కాలనీలోని సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని మంత్రి, జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌పీ నాయకులు దాసరి శ్రీని వాసులు, చిన్న రాయుడు, ఇతర నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసుల అత్యుత్సాహం... వాహనదారుల బెంబేలు

**ముదిగుబ్బ జూన్ 8 మనం న్యూస్ :** పోలీసుల అత్యుత్సాహంకారణంగా వాహనదారులు బెంబేలు ఎత్తుతున్నారు. పోలీసులు వాహనాల తనిఖీ పేరిట వాహనదారులకు చుక్కలు చూపిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, జీపులు, లారీలు, ఇతర గూడ్స్ వాహనాలకు రికార్డులు సరిగా లేవని సాకుగా చూపి పోలీసులు వేలకు వేల రూపాయలు జరిమానా విధిస్తూ చలాన్లు రాస్తున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట, ముదిగుబ్బ శివారు ప్రాంతంలోని పులివెందుల రోడ్డులో కొత్త బైపాస్ సమీపంలో ప్రతిరోజు పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సు వాహనాలకు సంబంధించిన రికార్డులు ఉన్నప్పటికీ హెల్మెట్, సీటు బెల్ట్ లేదని సాకు చూపుతూ చలాన్లు రాస్తున్నారని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ముదిగుబ్బ పరిసర ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయం చేసుకునే శ్రామికులు ఐదు కిలోమీటర్ల లోపు ఉన్న వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి వ్యవసాయ పనులు చూసుకొని తిరుగు ప్రయాణం అవుతుంటారు. ఐదు కిలోమీటర్ల దూరం లోగా మినహాయింపు నిబంధన ఉన్నప్పటికీ పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు బాధితులు ఆరోపిస్తు న్నారు.ఇందులో భాగంగానేనాగులగుబ్బలకు చెం దిన మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు అమీర్ తన స్వగ్రామం నుండి వ్యక్తిగత పనుల పైముదిగు బ్బకు వస్తుండగా పోలీసులు వాహనాన్ని ఆపి రూ. 1,037-95చలానా రూపంలో విధించా రంటూ బాధితుడు ఆవేదన చెందారు. తన ద్విచక్రవాహ నానికి సంబంధించి అన్ని రికార్డులు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నప్పటికీ, కేవలం హెల్మెట్ లేదనే సాకు చూపుతూ జరిమానా విధించడం అన్యాయమని బాధితుడు వాపోతున్నాడు. ఇలా చాలామంది బాధితులు తమ గోడును వెళ్ళబోసు కుంటున్నారు. పంటలు సకాలంలో పండక కరువు పరిస్థితుల కారణంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇలా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి వేలకు వేలు జరిమానాలను విధించడం బాధితులు తట్టుకోలేకపోతున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నత అధికారులు చొరవ తీసుకొని బాధితులకు న్యాయం చేయాలంటూ వారు వేడుకుంటున్నారు.

## కూడేరు గ్రామ రైతులకు భూముల రీ-సర్వే

### రీ సర్వే డి టి.ప్రసాద్

**కూడేరు (జూన్ 8)మనంన్యూస్ :** కూడేరు గ్రామ పరిధిలో మంగళవారం రికార్డుల రీ-సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ నిర్వహించనున్నట్లు రిసర్వే డిటీ ప్రసాద్, సర్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం నుంచే ప్రత్యేక సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నాయి. సర్వే బృందాల వారీగా వివరాలు కింది విధంగా ఉన్నాయి.సర్వే బృందాలు - కేటాయించిన సర్వే నంబర్లు:టీమ్ - 1: సర్వే నంబర్లు: 292, 293, 294టీమ్ - 2: సర్వే నంబర్లు: 22, 23, 24 టీమ్ - 3: సర్వే నంబర్లు: 193, 194, 195, 198 టీమ్ - 4: సర్వే నంబర్లు: 536, 537, 538టీమ్ - 5: సర్వే నంబర్లు: 703, 706, 707రైతులకు విజ్ఞప్తి:పైన పేర్కొన్న సర్వే నంబర్ల పరిధిలోని రైతులందరూ రేపు ఉదయమే తమ పొలాల వద్దకు చేరుకుని, సరిహద్దులను చూపించి సర్వే బృందాలకు సహకరించాల్సిందిగా కోరడమైనది. పొలం వద్దకు వచ్చే సమయంలో రైతులు కచ్చితంగా కింది పత్రాల నకళ్లను జిరాక్స్ ప్రతులు సర్వే టీమ్‌కు అందజేయాలి.సమర్పించాల్సిన పత్రాలు:పట్టాదారు పాసుపుస్తకం నకలు.అసైన్మెంట్ పట్టా నకలు వర్తించే వారుభూమికి సంబంధించిన రిజిస్టర్ డాక్యుమెంట్ల నకళ్లు.యజమాని పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు నకలు.మొబైల్ నంబర్ మరియు కులం వివరాలు.చుక్కల భూములు అయితే: గతంలో ఎన్ ఓ సివచ్చి ఉంటే ఆ నకలు, లేదంటే ఆర్ హెచ్ కాపీ, ఈసీ 1956 నుండి 2025 వరకు మరియు రిజిస్టర్ డాక్యుమెంట్ కాపీలు తప్పనిసరి.పట్టాదారు మరణించి ఉంటే: వారి వారసుల పేరు మీదకు మార్పు చేయుటకు పట్టాదారు మరణ ధృవీకరణ పత్రం కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం అందజేయాలి.భూ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సర్వే సజావుగా సాగేలా సహకరించాలని అధికారులు ఈ ప్రకటనలో కోరారు



## మరణించిన టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సురేంద్ర బాబు



**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 08 మనంన్యూస్** : హులికల్లు గ్రామంలో గోవిందప్ప అనే టిడిపి కార్యకర్త భార్య రాధమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగినది విషయం తెలుసుకున్న గ్రామ టిడిపి నాయకులు అవినాష్ కి విషయం తెలియజేశారు, సురేంద్రబాబు ఆదేశాల మేరకు మరణించిన కార్య కర్తకుటుంబానికి 15000 ఆర్థికసహాయంఅందించారు.వారి పిల్లల చదువులకుస్కూల్లో సీట్ కూడా ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగినది సురేంద్రబాబు ఆదేశాలమేరకు వారి కుటుంబాన్ని పరామర్శించడానికి గ్రామ మాజీ సర్పంచ్ చిత్తప్ప, టిడిపి నాయకులు దొనస్వామి, రాజేష్ బాబు, హులికల్లు గ్రామ అధ్యక్షుడు కిష్టప్ప, కొండన్న నాయకులు వెళ్లి పరామర్శించడం జరిగినది

## ఏపిఏఐఎంఎస్ యాప్ ద్వారానే ఎరువుల విక్రయాలు



**ఆత్మకూరు జూన్ 8 మనంన్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏపీ అగ్రికల్చర్ ఇన్పుట్ మేనేజ్మెంట్ సిస్టంయాప్ ద్వారా యూరియా డిఏ పి తదితర ఎరువుల విక్రయాలనిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి జ్యోతి విజయ్ కుమార్ సోమవారం తెలిపారు రైతులకు సకాలంలో ఎరువులు అందించాలనే లక్ష్యంతో ఈ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు రైతులు తమ పంటల వివరాలను రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి పరిశీలించుకోవాలని అవసరమైతే మార్పులు చేర్పులు చేసుకోవాలని సూచించారు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో ఆధార్ కార్డునమోదుచేసిన మొబైల్‌నెంబర్ వివరాలను తప్పనిసరిగా అందు బాటులో ఉంచుకోవాలన్నారు యాప్‌లో రైతులవివరాలు ధృవీకరించిన వారికి మాత్రమే ఎరువులు విక్రయం చేయడం జరుగుతుందని చెప్పారు మం డలంలోని అన్ని ఎరువుల డీలర్లు ఈ యాప్‌నుతప్పనిసరిగా వినియోగిస్తూ విక్రయాలు నిర్వహించాలనిఆదేశించారు నాణ్యమైనఎరువులు సకాలంలో అందేలా వ్యవసాయ శాఖ నిరంతర పర్యవేక్షణచేపడుతుందని రైతులుడీలర్లు నిబంధనలను పాటిస్తూ సహకరించాలని వ్యవసాయఅధికారి పి.విజ్యోతికుమార్ తెలిపారు

## పారదర్శకతగా ఎరువుల పంపిణీలో... ఏపీఎఐఎంఎస్ 2.0పై డీలర్లకు శిక్షణ



**బొమ్మనహల్ జూన్ 8 మనంన్యూస్** : ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రూపొందించిన ఏపీఎఐఎంఎస్ 2.0 వ్యవస్థను విజయవంతం పై అమలు చేయడానికి డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్టు మండల వ్యవసాయ అధికారి సాయి కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల పంపిణీని ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా రైతులకు గత సంవత్సరం ఖరీఫ్ లో జరిగిన ఈ - పంట నమోదు ఆధారంగా వారికి వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన సాధారణ ఎరువుల సిఫార్సులచే ఎరువుల కేటాయింపు జరుగుతుందని తెలియజేశారు.పంటల సరళి, అంచనా డిమాండ్ ఆధారంగా మండల స్థాయిలో ముందస్తుగా ఎరువుల నిల్వలు ఉంచాలని సూచించారు.గత ఏడాది ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మార్పీకి మించి ఎరువులను అమ్మితే లైసెన్సులో రద్దు చేస్తామని హెచ్చరించారు.ఎరువుల పంపిణీ ప్రక్రియకు ఆటంకం కలిగించేలా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు. ఖరీఫ్-2025 ఈ-క్రాప్ బుకింగ్ పరిధిలో ఉన్న రైతుల జాబితాను సవరించి, పూర్తి జాబితాను రైతుల కోసం ప్రదర్శించడం జరుగుతుంది. వారు సాగు చేసే పంటకు విస్తీర్ణం బట్టి,ఎన్ని యూరియా మరియు డిఏపి బస్తాల అవసరం పడుతుందో యాప్ సూచిస్తుంది. రైతులు తమకు సమీపంలోని గుర్తింపు పొందిన రిటైలర్ల ద్వారా విడతల వారీగా ఎరువులను కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని తెలపడం అయినది. మండలంలో ఉన్న ఎరువుల రిటైలర్ల ను, పీఏసీఎస్‌లను ఏపీఎఐఎంఎస్ 2.0లో నమోదు చేసి సంబంధిత రైతు సేవా కేంద్రాలకు అనుసంధానం చేసినట్లు తెలిపారు.

# ప్రతి ఓటు కాపాడుకోవడం... కూటమి విజయానికి తొలి అడుగు

- సూపర్ సిక్స్ అమలుతో ప్రజల విశ్వాసం పొందిన కూటమి ప్రభుత్వం...స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం
- రూ.1.51 లక్షల కోట్ల పెట్టుబడులతో పుట్టపర్తి అభివృద్ధి పథంలో...చంద్రబాబు విజన్‌తో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శం



**పుట్టపర్తి, జూన్ 8 మనంన్యూస్** : ప్రతి ఓటు ఎంతో కీలకమని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (యస్ ఐ ఆర్ )కార్యక్రమంపై నియోజకవర్గ క్లస్టర్, కో-క్లస్టర్, యూనిట్, కో-యూనిట్ ఇంచార్జిలు, టీడీపీ ముఖ్య నాయకులతో నిర్వహించిన వర్క్‌షాప్‌లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముందుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన మద్దతుతో వైసీపీ ఘోర పరాజయం పాలైందని, అదే ఉత్సాహంతో రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి జెండా రెపరెపలాడేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా టీడీపీ మద్దతుదారుల ఓట్లు తొలగించబడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పార్టీ నాయకులకు సూచించారు. సూపర్ సిక్స్ హామీలను ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు విజయవంతంగా అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని పేర్కొన్నారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం సుపరిపాలన దిశగా వేగంగా ముందుకు సాగుతోం



దన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రూ.1.51 లక్షలకోట్లపెట్టుబడులతోభారీపరిశ్రమల ఏర్పాటుకు చర్యలు కొనసాగుతు న్నాయని తెలిపారు. కూటమి పాలనలో రెండేళ్లలోనే నియోజకవర్గం కనీవినీఎరుగ నిరీతిలో అభివృద్ధిచెందిందన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని, విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు రాష్ట్రానికినాయకత్వంవహించడంప్రజల అదృష్టమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో మరోసారి కూటమినిఅధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు

# పని ఒత్తిడితో ప్రాణం కోల్పోయిన రెవెన్యూ ఉద్యోగి

గోరంట్లలో రెవెన్యూ ఉద్యోగులు సంతాపం.. న్యాయం చేయాలని డిమాండ్

**గోరంట్ల, జూన్ 8 మనం న్యూస్ :** కర్నూలు జిల్లాకు చెందిన వార్డు రెవెన్యూ కార్యదర్శి షేక్ మహమ్మద్ హుస్సేన్ అధిక పని ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్ల తీవ్ర ఆవేదనవ్యక్తం చేస్తూ గోరంట్ల మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ ఉద్యోగులు సంతాప కార్యక్రమం నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయీస్ జేఏసీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మృతుడి ఆత్మకుశాంతిచేకూరాలనిప్రార్థిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అలాగే హుస్సేన్ మృతికి కారణమైన అధికారుల నిర్లక్ష్య వైఖరి, వేధింపులను ఖండిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు మాట్లాడుతూ, ఉద్యోగులపై పెరుగుతున్న పని భారం అధికారుల ఒత్తిడులు తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. మృతికి బాధ్యులైన వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసు



కోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు కె. నాగరాజారావు, వీఆర్‌వోలు పి. అశోక్ కుమార్, మన్సూర్, రమేష్, నాగప్ప, గ్రామ సర్వేయర్లు బి. రాజా, గాయత్రి, సంధ్య, శీనానాయక్,వీఆర్ఏలుటి.శివప్ప,టి. శ్రీనివాసులు, నరసింహులు, నరసింహ ప్రసాద్ పాల్గొన్నారు

# మేకకు సిజరిన్ చేసిన డాక్టర్ పద్మనాభం...



**సింగనమల జూన్ 8 మనం న్యూస్ :** సింగనమల మండలము ఈస్ట్ నరసాపురం గ్రామానికి చెందిన బోయ సూరి అనే గొర్రెల కాపరి యొక్క మేక నిన్న సాయంత్రం చీనీ తోటలో మేపుతుండగా పొరపాటున ఎండిన, రాలిన చీని కాయని మింగడం జరిగినది. మేత తినే ఆత్రుతలో, ఎండిన చీని కాయను నమలకుండా తినడం వలన అది ఆహార నాలములో అడ్డు పడడం జరిగినది. రాత్రంతా చొంగలు కార్చుచు, దగ్గుతూ, ఆహారనాలములో ఇరుక్కుపోయిన చీని కాయను బయటకి కక్కడానికి మేక ప్రయత్నం చేస్తూ ఉంది. గొర్రెల కాపరి ప్రయత్నం చేసినా కూడా ఫలితం లేకపోవడంతో, పొద్దున్నే స్థానిక పశు వైద్య సిబ్బందిని సంప్రదించగా, వారు కూడా ప్రయత్నించి ఫలితం లేక పోవడంతో, ప్రాంతీయ పశు వైద్యశాల సింగనమల వారికి రిఫరల్ చేయడం జరిగినది. అక్కడ డాక్టర్ పద్మనాభం అసిస్టెంట్ డైరెక్టర్ వారు పరీక్షించి, శస్త్ర చికిత్స అవసరం లేకుండానే ఆహార నాళంలో ఇరుక్కుపోయిన చీనీ కాయను విజయవంతముగా బయటకు తీసివేయడం జరిగినది. రాత్రంతా ఎంతో ఇబ్బంది పడినటువంటి మేక ఆహారనాలములో ఇరుక్కుపోయిన చీని కాయను బయటకు తీసిన వెంటనే ఎంతో స్వాంతన చెంది అటు ఇటు తిరగడం చూసి గొర్రెల కాపరి ఎంతో ఆనందం వ్యక్తం చేసి పశు వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరము మేకకు కావలసినటువంటి యాంటి బయోటిక్స్, అనాలజి సిక్స్, ఆహారనాలం స్వస్థత చేకూరాటకు కావలసిన మందులు ఇచ్చి పంపడం జరిగినది. ఈ ప్రక్రియలో పశు వైద్య సిబ్బంది శ్రీమతి కల్పన, చంద్రశేఖర్, రంగనాయకమ్మ పాల్గొనడం జరిగినది.

# కార్మికుల సమస్యలను మంత్రికి దృష్టికి తీసుకెళ్లి వివరిస్తా...

సిఐటియు నాయకులకు ఎమ్మెల్యే కాలవ హామీ

**రాయదుర్గం జూన్ 8 మనం న్యూస్** : మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కు వివరిస్తానని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కార్మికులకు హామీ ఇచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు రాయదుర్గం పట్టణంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు వివిధ సమస్యలపై సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. మున్సిపల్ కాంట్రాక్ట్‌కార్మికులుగాదశాబ్దాలుగా సేవలందిస్తున్న తమకు ప్రభుత్వపరంగా ఎటువంటి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆందోళన వ్యక్తపరిచారు. కనీసం పక్కా ఇంటికి కూడా నోచుకోలేక పోతున్నామని ఆవేదన చెందారు. చాలీచాలని వేతనంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలియజేశారు. పీఆర్సి ద్వారా కనీసం వేతనం పెరుగుతుందని ఎదురు చూస్తుంటే దాన్ని కూడా నాలుగేళ్లుగా అమలు చేయడం లేదని తెలిపారు. మరీ ముఖ్యంగా మున్సిపాలిటీలో చెత్త తరలింపుకు ప్రైవేట్ వెహికల్స్ అద్దెకు తీసుకుంటుండటం వల్ల కార్మికుల ఉపాధి దెబ్బతింటుందని వివరించారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ప్రైవేటీకరణ ఆపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు



వర్తింపచేయాలని,పక్కాఇల్లు మంజూరు చేయాలని వారువిజ్ఞప్తిచేశారు. కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే కాలవసానుకూలంగాస్పందిస్తూ...కొన్ని అంశాలపై ఇదివరకే ప్రభుత్వ స్థాయిలో చర్చలు జరిగాయన్నారు. కార్మికులు ప్రభుత్వం నుండి వేతనం చేసుకుంటుండటం వల్ల సంక్షేమ పథకాలు వర్తించడం లేదన్నారు. వీటిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



## కానిస్టేబుల్ మసూద్ వలికి సత్కారం

**నార్పల జూన్ 8 మనంన్యూస్ :** నార్పల పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులను నిర్వహిస్తున్న మసూద్ వలికి ఎస్సై సాగర్ సారథంలో సోమవారం ఘనంగా సత్కరించారు. బదిలీపై ఇక్కడి నుండి అనంతపురానికి బదిలీపై వెళ్తున్న సందర్భంగా మసూద్ వలి విధుల పట్ల అంకిత భావం అత్యంత బాధ్యతాయుతంగా విధులను నిర్వహించేవాడని ఎస్సై సాగర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నాగరాజు నాయక్, చలపతి, అమర్, శివ ప్రసాద్, మైనుద్దీన్, హరినాథ్ రెడ్డి, సుంకన్న, భార్గవ్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనకాయలకు నమోదు చేసుకోండి



**నల్లచెరువు, జూన్ 08 మనం న్యూస్:** ఖరీఫ్-2026 సీజన్ ప్రారంభం నేపథ్యంలో ప్రభుత్వం 40 శాతం రాయితీతో వేరుశనగ విత్తనకాయలను రైతులకు అందజేస్తోందని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీప్రియ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో నమోదు ప్రక్రియ చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. వేరుశనగ సాగు చేయదలచిన రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. వేరుశనగ విత్తనకాయల క్వింటాల్ ధర రూ. 10,200 కాగా, ప్రభుత్వం రూ. 4,080 సబ్సిడీ అందజేస్తుందని, రైతు వాటాగా రూ. 6,120 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే 30 కిలోల బ్యాగ్ ధర రూ. 3,020 కాగా, అందులో రూ. 1,224 సబ్సిడీ లభిస్తుందని, రైతు వాటా రూ. 1,836 మాత్రమే ఉంటుందని వివరించారు. ఈ అవకాశాన్ని మండల రైతాంగం సద్వినియోగం చేసుకుని సకాలంలో నమోదు చేసుకోవాలని మండల ఆమె కోరారు.

## రెండేళ్ల కూటమి పాలన అంతా మోసమే

**- పొన్నపాటి మహేశ్వర్ రెడ్డి విమర్శ**

**నార్పల జూన్ 8 మనంన్యూస్ :** చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ రెండేళ్ల వెన్నుపోటు పాలనకు నిరసనగా గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పుట్లూరు మండల అధ్యక్షులు పొన్నపాటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను, మహిళకు, రైతులకు మోసం చేస్తోందని, తప్పుడు హామీలతో మోసం చేశారు. నీరు లేక గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన సాగిస్తోందని విమర్శించారు. శైలజానాథ్ పోరాటంతో కొన్ని చెరువులకు నీరు తీసుకురాగలిగం అని తెలిపారు. ఈ విషయాలను ప్రజలకు, కార్యకర్తలకు వివరించారు.



# ఖరీఫ్‌కు ముందస్తు సన్నద్ధతే విజయానికి బాట

**- ఉత్పాదకతలో 10 శాతం వృద్ధే లక్ష్యం...కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**
**- ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేలా ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం..**
**రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి**





**పుట్టపర్తి, జూన్ 8మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో ఖరీఫ్-2026 వ్యవసాయ సీజన్‌ను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో వ్యవసాయాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌ను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు 2026 ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ స్థూల విలువ జోడింపు లక్ష్యాన్ని రూ. 1301.04 కోట్లుగా నిర్దేశించినట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఉత్పాదకతలో కనీసం 10 శాతం వృద్ధి సాధించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లాలో 1,97,518 హెక్టార్లలో పంటల సాగు ప్రతిపాదించామని పేర్కొంటూ, ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వేరుశనగ-కంది అంతర పంటల సాగుతో పాటు తక్కువ నీటితో పండే జొన్న, కొర్ర, సజ్జ, పెసర వంటి ప్రత్యామ్నాయ పంటలను రైతులు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో కనీసం 100 ఎకరాల్లో 'ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్' విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాకు ఖరీఫ్ సీజన్‌లో 42,351 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని అంచనా వేయగా, ప్రస్తుతం 18,568.73 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు నెలల్లో డిమాండ్‌కు అనుగుణంగా తగిన నిల్వలు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడీ విత్తనాల పంపిణీని వేగవంతం చేయడంతో పాటు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జిల్లాలో నిర్దేశించిన 3,082 భూసార నమూనాల సేకరణ పూర్తయిందని, ఆన్‌లైన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి రైతులకు భూసార ఆరోగ్య కార్డులు అందజేయాలని ఆదేశించారు. నైట్రోజన్ ఎరువుల వినియోగాన్ని తగ్గించి సూక్ష్మ పోషకాల పంపిణీని పెంచాలని సూచించారు. పంట కొనుగోళ్లు, పంట బీమా ప్రక్రియల్లో పారదర్శకత కోసం 'ఈ-పంట' నమోదును జియోఫెన్సింగ్, ఏఐ ఆధారిత ఇమేజ్ వెరిఫికేషన్ ద్వారా వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఏపీ ఏఐఎంఎస్, ఏపీ ఎఫ్ ఆర్ పెండింగ్ నమోదులను జూలై నెలాఖరులోపు పూర్తిచేయాలని తెలిపారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద జిల్లాలో 2,65,040 మంది రైతులకు రూ. 371.06 కోట్లు, 'పీఎం కిసాన్' పథకం కింద 2,46,262 మంది రైతులకు రూ. 147.76 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు సాంకేతిక సమస్యలను పరిష్కరించి పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం, యాంత్రీకరణను మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి, డీఎం మార్క్‌ఫెడ్ గీత, ఏపీ సీడ్స్ డీఎం సుబ్బయ్య, కేవీకే శాస్త్రవేత్త బాలాజీ నాయక్, డీఏటిటి సెంటర్ శాస్త్రవేత్త రామసుబ్బయ్య, ఏడీఏలు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ మ్యాన్ లేక తూమకుంటలో నీటికటకట

**-ఎన్.వెంకటం పలల్లి ఎస్‌సి,**
**కాలనీలోను ఇదే పరిస్థితి ద్వాపరించిన వైనం**
**- తీవ్ర ఇక్కట్లు లలో యస్,సి, కాలనీలో ప్రజలు**
**-పట్టించుకోని అధికారులు**



**కుందుర్పి జూన్ 8 మనంన్యూస్ :** మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో గత మూడు నెలలుగా స్థానిక యస్,సి ,కాలనీలో వాటర్ మ్యాన్ లేక పోగా ఆ కాలనీవాసులు నీటి దాహార్తిని తీర్చుకొనేందుకు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి అధికారులు కు నీటిసమస్య పరిష్కారంకు వాటర్ మాన్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని చెప్పిన చేస్తామని చివరి చేసిన దాఖలు లేవని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఆ కాలనీ మహిళలు నీటి సమస్య పరిష్కారం కోసం పని పాట వదిలి గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది మదన పడుతున్నారు. తాము నీటి సమస్య,వీధీ దీపాలు, అపరిశుభ్రత తొలగించి మని సమస్యలు కోరుతామని చెప్పారు. ఇప్పటికైన ప్రత్యేక అధికారులు నీటి దాహార్తిని తీర్చేందుకు వాటరు మ్యాన్ నియమించేలా చర్యలు తీసుకోవాలని ఆ కాలనీవాసులు మహిళలు కోరారు. యన్,వెంకటం పల్లిలోను ఇదే పరిస్థితి. మండల పరిధిలోని నిజవళ్ళి గ్రామ పంచాయతీలోని ఎన్, వెంకటం పల్లి గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీలో తీవ్రంగా నీటి ఎద్దడి నెలకొందని అని ఆ గ్రామస్తులు ఎంపీడీవో అధికారి ,లక్ష్మీ శంకర్ కువినతి పత్రాన్ని సమర్పించారు. తమ గ్రామంలో ఎస్సీ కాలనీకి ఒక బోరును, మరొక బోరును ఓసి కాలనీకి ఒక బోరును వేయించారన్నారు. ఎస్సీ కాలనీ బోరలో నీరు అడుగంటి పోగా ,కేవలం రెండు చోట్ల మాత్రమే నీరు అరకొరగా వస్తున్నాయని తెలిపారు. ఎస్సీ కాలనీ బోరు నీరును ఓసి కాలనీకి నీరు సరఫరా చేసుకుంటున్నారని, అంతేకాకుండా ఈ నీరును పంట పొలాలకు వినియోగించు కుంటున్నారని ఆ ఎస్సీ కాలనీవాసులు అధికారుల దృష్టికి వివరించారు. అలా కాకుండా ఎస్సీ కాలనీ బోరు నీరును పూర్తిగా ఎస్సీ కాలకే నీరు సరఫరా చేసేలా తమకు న్యాయం చేయాలని మండల అభివృద్ధి అధికారిని కోరారు. ఎంపీడీవో లక్ష్మీ శంకర్ స్పందించి తక్షణమే ఎస్సీ కాలనికి నీటి సమస్య సరఫరా చేసేలా సమస్యను పరిష్కరిస్తామని ఆ కాలనీవాసులకు హామీ ఇవ్వడంతో వారు శాంతించి వెనతిరిగారు.

# బోదపల్లిలో పశువుల పాకపై చిరుత దాడి : ఆవు దూడ మృతి

**-భయాందోళనకు గురివుతున్న భోదపల్లి గ్రామస్థులు**
**-గ్రామాన్ని సందర్శించన అటవిశాధికారులు**



**కుందుర్పి జూన్ 8 మనం న్యూస్ :** మండల పరిధిలోని ఏనుమల దోడ్డి గ్రామపంచాయతీలోని మజరా బోదపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి సమయంలో గ్రామ శివారులో ఆలయం పక్కన పశువుల పాకలో వున్న ఆవు దూడను చిరుత పులి మెరుపు దాడి చేసి చంపిన ఘటన సోమవారం వెలుగు చూసింది. ఈ ఘటనపై ఆ గ్రామ రైతు, బోయ, మల్లికార్జున తెలిపిన వివరాలు ఇలా. గ్రామ చివరన ఆలయంవద్ధ పశువుల పాకలో ఉన్న తన ఆవు దూడను రాత్రి సమయంలో చిరుత పులి దాడి చేసి, రక్తం తాగి ఆవుదూడ కళేబరాన్ని గ్రామ చివరలో వదిలి వెళ్లిందని తెలిపారు. ఈ ఘటనతో తనకు సుమారు రూ, 15,వేలు నుంచి 20,000 వేలు రూపాయలు దాకా ఆర్థిక నష్టం జరిగిందని గగ్గోలు పెట్టుతు బాధిత రైతు విలేఖరులతో వాపోయారు.
దీంతో బోదపల్లి గ్రామంలో రాత్రి సమయంలో చిరుత పులి సంచరించడంతో ఏసమయంలో నైన మూగ పశువులను , వ్యక్తులును దాడి చేస్తుందేమెనని ఆ గ్రామస్తులు భీతితో తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. వెంటనే అటవీశాఖ అధికారులకు బాధిత రైతు తన ఆవుదూడను చిరుతపులి దాడిచే కరిచి చంపేసిందని సమాచారం చేరవేయడంతో. వెంటనే స్పందించిన అటవీశాఖ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి నిశితంగా పరిశీలించారు. బాధిత రైతు జరిగిన నష్టంను అంచనా వేసి ఆ మేరకు నివేదికను పరిహారం పొందడానికి నివేదికను జిల్లా పై అధికారులుకు చేరవేస్తామని అటవీ శాఖ అధికారులు తెలిపినట్లు బాదితుడు తెలిపారు.



## బీపీసీఎల్ భాగస్వామ్యంతో పెట్రోల్ బంక్ నిర్మాణానికి శ్రీకారం

**గుత్తి జూన్ 08 మనం న్యూస్ :** గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా పాత పోలీస్ కాంప్లెక్స్ ప్రాంతంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూ.95 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ నిర్మాణానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ సోమవారం పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ..జిల్లాలో పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నామని 45 రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.బీపీసీఎల్ భాగస్వామ్యం తో ఈ ప్రాజెక్టు అమలు చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఇలియాస్ భాష, డీఎస్పీ ఎ.శ్రీనివాస్ ,గుత్తి సీఐ రామారావు,ఎస్సై సురేష్, జిల్లా పోలీస్ సిబ్బంది, గుంతకల్ నియోజకవర్గ, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి నివేశ స్థలంలో వ్యక్తి కబ్జాకు యత్నం

-తమ స్థలంకు విముక్తి కల్పించాలని తహశీల్దార్‌కు వినతి

-తహశీల్దార్ కు యస్,సి,కాలనీ వాసులు విజ్ఞప్తి

**కుందుర్పి జూన్ 8 మనం న్యూస్ :** దళితులుకు తమ స్,సి కాలనీలో ఇంటినివేశ స్థలాలును కేటాయించినరని,ఈ స్థలంలో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గుడెసను వేసేలా కబ్జా కు ప్రయత్నం చేస్తున్నారు ,ఆకాలనీవాసులు ఆరోపించారు. తమకు తమ స్థలంను కబ్జా నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ మండల తహశీల్దార్ ఓబళేషకు సోమవారం యన్,వెంకటం పల్లి గ్రామంలో యస్,సి, కాలనీవాసులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు ఈసందర్భంగా మాట్లాడుతూ. మండల పరిధిలోని యన్,వెంకటంపల్లి కాలనీవాసులుకు 2011లో 66మంది దళితులుకు ఒక రికి రెండు సెంట్లు చొప్పున ఇంటినివేశ స్థలం పట్టాలును కేటాయించేలా పట్టాలు మంజూరు చేసారు. తమకు ఆర్థిక స్థోమత లేని మూలంగా ఈ స్థలంలో ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించుకోలేక పోయమని వారు ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. అయితే అదే గ్రామ వ్యక్తి మాస్థలాలులో గుడిసలును వేయాలని ప్రయత్నం చేస్తున్నారు తెలిపారు. తమకు అప్పటిలో రెవిన్యూ అధికారులును ఇచ్చిన ఇంటి పట్టాలుకు స్థలం కేటాయించాలని,ఈ స్థలంను ఏవ్యక్తిచే కబ్జాకు గురికాకుండా రక్షణ కల్పించేలా న్యాయం చేయాలని వారు తహశీల్దార్ ఓబిళేష ను వారు డిమాండ్. ఈసందర్భంగా తహశీల్దార్ మికు ఇంటినివేశ స్థలంను ఇతర వ్యక్తిచే కబ్జాకు గురికాకుండా రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కుందుర్పి విఆర్ఓ అజిత్ ను ఆదేశించారు. ఈ సంఘటన స్థలానికి సందర్శించి ఆ కాలనీ వాసులుకు న్యాయం చేయాలని తహశీల్దార్ ఆదేశించారు. దింతో ఆ కాలనీవాసులు కొంతమంది యువకులు వెనుతిరిగారు.

## అరుణా చలేశ్వర స్వామి సన్నిధిలో వైసీపీ నాయకులు

**కదిరి రూరల్ జూన్ 8 మనం న్యూస్:** తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలేశ్వరుని ఆలయంలో సోమ వారం వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు రాయదుర్గం ఎన్నికల పరిశీలకులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఆయన మిత్రులు సోమవారం స్వామి వారి ఆశీస్సులు పొందినట్లు ఆయన తెలిపారు.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరుణాచలంలో శ్రీ అరుణాచలేశ్వర స్వామి వారినీ ఆలయంలో వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

## మండల తహశీల్దార్‌గా బండి సురేంద్ర



**తనకల్లు, జూన్08 మనంన్యూస్:** తనకల్లు మండల నూతన తహసి ల్దార్‌గా బండి సురేంద్ర సోమ వారం పదవి బాధ్యతలు చేపట్టారు.

గతంలో జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ ఆఫీసులో పని చేస్తున్నట్లు అక్కడ నుంచి ధర్మవరం కొద్దిరోజులు తహసిల్దార్ గా పని పనిచేసినట్లు ఆయన తెలిపారు. తహసిల్దార్ మాట్లాడుతూ మండల రైతుల సమస్యలను సత్వరం పరిష్కరిస్తానని, రీ సర్వే యధావిధిగా పగడ్బందీగా నిర్వహిస్తామని ప్రజా సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. సోమవారం పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మండల పాత్రికేయులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వీఆర్వో ఆత్మహత్యపై గుత్తిలో రెవెన్యూ సిబ్బంది నిరసన

**గుత్తి జూన్ 08 మనం న్యూస్:** కర్నూలు జిల్లా వెంకాయపల్లి వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్యకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గుత్తి రెవెన్యూ కార్యాలయం ఎదుట సోమవారం రెవిన్యూ సిబ్బంది నిరసన తెలిపారు.రెవెన్యూ అధికారులు సిబ్బంది ఇందు లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వీఆర్వో సురేంద్ర మాట్లాడుతూ అధికారుల వేధింపులు, ఒత్తి డి వల్లే హుస్సేన్ ప్రాణాలు కోల్పోయాడని



ఆరోపించారు.బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా డేపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**కదిరి రూరల్ జూన్ 8 మనం న్యూస్:** ఈనెల 10న జరిగే యోగ డే పై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సోమవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న యోగా డే సందర్భంగా జూన్ 10వ తేదీన రాష్ట్రంలో అన్ని ఆలయాలలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం కదిరి శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణం నందు ఉదయం 06:00 గంటలకు దేవాలయం బజార్ నందు యోగ డే సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాలు విధివిధానాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో



డిఎస్పి శివ నారాయణ స్వామి. ఆర్డిఓ కళావతి తాసిల్దార్ రెడ్డి శేఖర్ ఆలయ సహాయ కమిషనర్ శ్రీనివాసరెడ్డి. ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా ఎద్దులబండ్ల పోటీలు

**- గుంటిపల్లిలో జెండా ఊపి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**- సంప్రదాయాలను భావితరాలకు అందించడమే లక్ష్యం**

**- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

**కొత్తచెరువు, జూన్ 8మనం న్యూస్ :** గ్రామీణ సంప్రదాయాలకు అద్దం పట్టే సాంప్రదాయ ఎద్దులబండ్ల పరుగు పోటీలు కొత్తచెరువు మండలం గుంటిపల్లి గ్రామంలో సోమవారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పోటీలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.అంతకుముందు గ్రామ శివారులోని గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఎద్దులబండ్ల పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొని పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయాలు, సంస్కృతి, వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎద్దులబండ్ల పోటీలు గ్రామీణ జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తాయని, ఇటువంటి కార్యక్రమాలు యువతలో సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు, సాంప్రదాయ కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించడం ద్వారా మన సంస్కృతిని భావితరాలకు చేరవేయవచ్చని తెలిపారు. పోటీల నిర్వహణకు కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనగా, పోటీలను తిలకించేందుకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

## నాలుగు కిలోమిటర్లు ప్రయాణం... నరకాయాతనే

**-మెకాలిలోతు గుంతలుతో అద్వానం మట్టిరోడ్డు.**

**-ఈ రోడ్డు పైన వాహనాలు అటు,ఇటు ఉగాల్సిందే.**

**-ఏన్ని ప్రభుత్వాలు, పాలకులు మారిన ఈ రోడ్డు మారని వైనం.**

**-ఈ రోడ్డు పైన ప్రయాణీస్తే వారు అసహానం వ్యక్తం.**

**-కనీసం మట్టి రోడ్డు మర్మత్తులుకు నోచుకోలేని దుస్థితి**



**కుందుర్పి, జూన్ 8 మనం న్యూస్ :** మండల పరిధిలోని నిజవల్లి-మలయనూరు క్రాస్ మట్టి రోడ్డు నాలుగు కిలోమీటర్ల ప్రయాణం బస్సులో ఏవ్వరైన వ్యక్తులు ప్రయాణం చేయాలంటే నరకయాతనను ప్రయాణికులు అనుభవించేలా పడుతున్నారు. ఈ మట్టి రోడ్డు అరగంట సమయంలో నాలుగు కిలోమీటర్ల దూరంలో దాటే దుస్థితిని తలపిస్తుంది అంటే ఈ రహదారి వద్దుమరి అంటున్నారు ప్రయాణికులు. నిజవల్లి నుంచి మలయనూరు క్రాస్ వరకు ఉన్న మట్టి రోడ్డు మోకాలి లోతు గుంతలతో పలు ఆనేక ఛోట్లు నరకంగా మారింది. నాలుగు కిలోమీటర్ల దూరం ప్రయాణించాలంటేనే వాహనదారులు నరకయాతనతో తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈరహదారిలో ఒకసారి ప్రయాణించితే రెండోసారి వద్దని అసహనం వ్యక్తం చేస్తున్నారు కర్నాటక, ఆంధ్ర, ప్రయాణికులు. పెద్ద పెద్ద గుంతల మాయం కారణంగా వాహనాలును ప్రయాణికులును అటు ఇటు ఉగుతూ వెళ్తున్నాయి. దింతో ఆర్టీసీ బస్సులు ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు తప్పలేదని ఆందోళన చెందుతున్నారు. తద్వారా ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతోమంది పాలకులు మారిన ఈ రోడ్డు పరిస్థితి మాత్రం మారలేదు. ఏవరు పట్టించుకోవారని ప్రజాప్రతినిధులు అధికారులు కానీ జ్ఞానోదయం కలిగేలా కలిగించలేదు. కళ్యాణ దుర్గం స్థానిక శాసనసభ్యులు అమిలినేని, సురేంద్రబాబు పలుమార్లు అధికారులకు ఆ గ్రామస్తులు వినతి పత్రాలును సమర్పించిన ఫలితం లేదు.ఈ అధ్వానంగా మారిన మట్టిరోడ్డుకు బిటి రోడ్డు వేయాలని అనేకమంది ఆ గ్రామస్తులు వినతులును సమర్పించినా ఫలితం శూన్యమైందని మనం సినియర్ జర్నలిస్ట్ బి, కోదండ రాములుతో మదన పడుతున్నారు. ఈ రహదారిపై గర్భిణీ మహిళలు ప్రయాణిస్తే ఆ దారిలోనే బస్సు వాహనంలోనే ప్రసవం కావాల్సిందేనని మహిళలు ,ఆ గ్రామ వాసులు కొంత మంది ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వర్షానికి రోడ్డు పూర్తిగా బురద మయంగా మారింది. ప్రతిసారీ ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు హమిలు ఇస్తారే తప్పా , రోడ్డు మర్మతులు చేపట్టలేదని ఆగ్రామస్థులు ఆగ్రహించారు. రాజకీయానాయకులు ఇచ్చిన హమిలకు ఆ హమిలు ఆచరణకు నోచుకోలేదు. మాములుగా రాజకీయ నాయకులు ప్రజలుకు సమావేశంలో సభలులో రహదారులు దేశానికి చిహ్నాలు అని ,తాము మి గ్రామంకు తారు రోడ్డు వేసి రవాణా సౌకర్యాలు కల్పించుతామని ఉకడు దంపుడు ఉపన్యాసాలుతో ఊదరగొట్టడడం పరిపాటిగా మారిందినడంలో సందేహం లేదు. కనీసం రోడ్డు కు మర్మత్తులు చేసి ప్రజల అవస్థలు తీర్చాలని అధికారులు ను ప్రజలు కోరారు. మన కళ్యాణ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు నిజవళ్ళి,మలయనూరు మట్టిరోడ్లు కు బిటి రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి నిజవళ్ళి-మలయ నూరు క్రాస్ మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చి ప్రజల ప్రాణాలు కాపాడాలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ మట్టి రోడ్డును తారు రోడ్డుగా మార్చడానికి చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూద్దాం మరి.



## అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**–పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి : డిఆర్ఓ కొండయ్య**

**పుట్టపర్తి, జూన్ 8 మనం న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలను ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా త్వరితగతిన, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) కొండయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, ఆర్డీఓ సువర్ణ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, అర్జీదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేపట్టాలని సూచించారు. ప్రజలు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ వంటి సమస్యలకు తావులేకుండా అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుంచి అందిన వినతిపత్రాలను స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించారు. నేడు నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 304 అర్జీలు అందగా, వాటిపై తగిన చర్యలు తీసుకుని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేశారు.

## భూగర్భ జలాల పెంపుకు నాబార్డ్ పనులు దోహదం

**–రైతులకు ఎరువులు, డ్రిప్పు వైర్లు పంపిణీ**





**కుందుర్పి జూన్ 8 మనం న్యూస్ :** మాయదారులపల్లి గ్రామంలో నాబార్డ్ వాటర్ షెడ్ కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులతో వర్షం కురిచడంతో భూగర్భ జలాలు పెంపుకు ఈ పనులు దోహదపడినవి, అనంతపురం నాబార్డు వాటర్ షెడ్ ,డిడి, అనురాధ పేర్కొన్నారు. మండల పరిధిలోని మాయదార్లపల్లి గ్రామములో సోమవారం ఏ ,ఎఫ్ , ఏకాలేజీ ఆధ్వర్యంలో నాబార్డ్ వాటర్ షెడ్ కార్యక్రమం చేపట్టారు. ఈ క్రమంలోనే మాదార్లపల్లి గ్రామంలో పలు చోట్ల చాలా చెక్ డ్యామ్ లును, ర్యాక్ పిల్ డ్యామ్ లును , రైతులు పొలాల్లో మట్టికట్లు నిర్మాణాలును చేపట్టడం జరిగింది అని వివరించారు. తద్వారా ఈ వాటర్ షెడ్ చేపట్టిన పనుల వల్ల ఇటీవల రెండు రోజుల నుంచి కురిసిన వర్షంకు నీరు నిలువ చెక్ డాంలు లో రాక్ పిల్ల డ్యామ్లలో నిల్వ కావడం వల్ల భూగర్భ జలాలు పెరిగినాయని ఆ గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేసినారు .అంతే కాకుండ రైతులకు డ్రిప్ ఎరువులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమములో డి,డి, అనురాధ , ఏ ఎఫ్ ఏ కాలేజీ సిబ్బంది, రుద్రయ్య రామయ్య శెట్టి ,అనిల్ , హాజరుయ్యారు.

## రెవెన్యూ సిబ్బంది నిరసన.. నల్ల బ్యాడ్జీలతో ఆందోళన

**నల్లచెరువు, జూన్ 08 మనం న్యూస్ :** రాష్ట్ర రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ శాఖ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.కర్నూలు జిల్లా వెంకాయపల్లికి చెందిన వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్య ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన సిబ్బంది,ఆయన మరణానికి కారణమైన అధికారులపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధుల నిర్వహణలో ఎదురవుతున్న ఒత్తిళ్లు, పెరుగుతున్న పనిభారం కారణంగా వీఆర్వోలు, సర్వేయర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ అదనపు బాధ్యతలు అప్పగించడం వల్ల ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహమ్మద్ హుస్సేన్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి, కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు.సెలవు రోజుల్లో కూడా విధులు నిర్వహించాలంటూ ఒత్తిడి తేవడాన్ని వ్యతిరేకిస్తున్నామని,ఇకపై ఎట్టి పరిస్థితుల్లోనూ సెలవు రోజుల్లో విధులకు హాజరుకాబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ సమస్యలను వివరిస్తూ తహసీల్దార్ రవి నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్ఏలు, సర్వేయర్లు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తాం

**– చంద్రబాబుది రైతు సంక్షేమ ప్రభుత్వం**
**– మహమ్మదాబాద్‌లో రైతులకు ఎరువులు పంపిణీ చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



**అమడగూరు, జూన్ 8: మనం న్యూస్ :** రైతులకు వ్యవసాయ అవసరాలకు తగిన ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆమడగూరు మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలో సోమవారం రైతులకు ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి, రైతులకు స్వయంగా ఎరువుల బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి రైతుకు ప్రభుత్వ సబ్సిడీతో నాణ్యమైన ఎరువులు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డి ఏ పి ఎరువు బస్తా రూ .1350 లతో యూరియా బస్తా రూ.268 లతో రైతులకు అందిస్తున్నామని అన్నారు. రైతులకు సరిపడేంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 120 బస్తాల డిఏపీ (ఖాస్రా), 140 బస్తాల యూరియా నిల్వ ఉంచినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, ఓడి చెరువు మండల టీడీపి కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర,సొసైటీ అధ్యక్షుడు నరేష్ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి ,స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అవసరానికి వేయించిన ఐటీ రిటర్న్స్... ఇప్పుడు సంక్షేమానికి పథకాలకు అడ్డంకా ?

**–మా సమస్య తీర్చేదెవరు..? ఎవర్నడగాలి..? ఎక్కడికెళ్లాలి..?**
**–తల్లికి వందనం వస్తుందా..? రాదా..? వేల కుటుంబాల్లో ఆందోళన...**
**సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు... పరిష్కారం మాత్రం శూన్యం**

**గోరంట్ల జూన్ 08 మనం న్యూస్:** ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేస్తున్న తల్లికి వందనం పథకం క్షేత్రస్థాయిలో మాత్రం కొంతమంది పేద ప్రజలకు నిరుపేద రైతులకు విద్యార్థుల తల్లిదండ్రులకు వేదనగా మారుతోంది.ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు అర్హులైన పలువురు నిరుపేద రైతులు, కూలీలు, మధ్యతరగతి కుటుంబాలు ప్రస్తుతం తీవ్ర అయోమయంలో పడిపోయారు. విషయం ఏమిటంటే...? గతంలో గృహ రుణాలు, వాహన రుణాలు, విద్యారుణాలు పొందేందుకు బ్యాంకుల సూచన మేరకు ఐటీ రిటర్న్స్ దాఖలు చేసిన వారు ఇప్పుడు అదే కారణంతో సంక్షేమ పథకాల జాబితాలో అనర్హులుగా చూపబడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఐటీ చెల్లించే స్థాయి ఆదాయం లేకపోయినా, బ్యాంకు రుణాల అవసరాల దృష్ట్యా రిటర్న్స్ వేయించుకోవాల్సి వచ్చిందని, ప్రస్తుతం అదే తమకు శాపంగా మారిందని పలువురు నిరుపేద రైతులు, ప్రజలు వాపోతున్నారు. సమస్య పరిష్కారం కోసం గ్రామ, వార్డు సచివాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ ఎన్నోసార్లు తిరిగినా స్పష్టమైన సమాధానం దొరకడం లేదని చెబుతున్నారు.మా సమస్య ఎవరు వింటారు..? ఎవరికి చెప్పుకోవాలి..? ఎక్కడికి వెళ్లాలి..? అంటూ బాధితులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాల అమలులో డేటా ఆధారిత అర్హతల పరిశీలన కారణంగా వాస్తవ పరిస్థితులు పరిగణనలోకి రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కొన్ని సూచనలు చేయాలని కోరుకుంటున్నారు. ఆ చూచనలు... బాధితులకు అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం చూపాలి.రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి క్షేత్రస్థాయిలో ఉన్న సందిగ్ధతకు తెరదించాలి.వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్నిఈ సమస్య పరిష్కార దిశగా సూచనలు చేయాలని విజ్ఞప్తి చేసుకుంటున్నారు.







## చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది.. తొలి వెయ్యి రోజులే చిన్నారి జీవితానికి కీలకం

**–సీడీపీఓ డాక్టర్ శాంతలక్ష్మి**

**గోరంట్ల, జూన్ 8 మనం న్యూస్ :** మండలంలోని పాలసముద్రం––బూదిలి సెక్టార్ పరిధిలో సీడీపీఓ డాక్టర్ శాంతలక్ష్మి ఆదేశాల మేరకు పర్యవేక్షకురాళ్లు రాధ, మంజుల ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు మూడో విడత 'నవచేతన' బాల్య ప్రారంభ అభివృద్ధి స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమం గోరంట్ల బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ డాక్టర్ శాంతలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గర్భధారణ నుంచి రెండేళ్ల వయస్సు వరకు ఉండే తొలి వెయ్యి రోజులు చిన్నారి భవిష్యత్తును నిర్ణయించే అత్యంత కీలక దశ అని తెలిపారు. ఈ కాలంలో పిల్లల మెదడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, మూడు సంవత్సరాల వయస్సులోపు మెదడు అభివృద్ధిలో 80 శాతం, ఆరు సంవత్సరాల వయస్సు నాటికి 90 శాతం పూర్తవుతుందని వివరించారు. నవచేతన వేదిక ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు పిల్లల్లో స్థూల చలన నైపుణ్యాలు, సూక్ష్మ చలన నైపుణ్యాలు, భాషా అభివృద్ధి, జ్ఞాన వికాసం, సామాజిక–భావోద్వేగ అభివృద్ధి వంటి ఐదు ప్రధాన రంగాలను పరిశీలించగలరని వివరించారు. దీని ద్వారా ప్రత్యేక శ్రద్ధ లేదా ముందస్తు సేవలు అవసరమైన పిల్లలను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు.కార్యక్రమం సమర్థవంతంగా అమలు కావడానికి అంగన్వాడీ కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ డాక్టర్ శాంతలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శృతి, పర్యవేక్షకురాళ్లు రాధ, మంజుల, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**నార్పల జూన్ 8 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు మూడు సెంట్లు స్థలాన్ని మంజూరు చేయాలని సిపిఐ నాయకులు సోమవారం మండల తహసిల్దార్ అరుణకుమారికి వినతిపత్రాన్ని అందించారు. 94 సర్వే నెంబర్లు గత ప్రభుత్వంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందని, ఇక్కడి స్థలం నివాసయోగ్యంగా లేదని పేదలు ఎవరు అక్కడ చేరడానికి ఇష్టపడక పోవడం వల్ల ఇక్కడ స్థలం కంపచెట్లతో నిండిపోయిందని తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాధర, సీనియర్ నాయకులు చేపల రామంజి, లలితమ్మ, నాగరాజు, సంజీవ రాయుడు పాల్గొన్నారు.



# ఆస్తి అనేది మన హక్కు

**- ప్రజల ఆస్తులకు కూటమి ప్రభుత్వ భద్రత : మాజీ మంత్రి పల్లె**

**ఓడి చెరువు, జూన్ 08, మనం న్యూస్ :** ప్రజల ఆస్తి హక్కులను పరిరక్షించేందుకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఓడి చెరువు మండలం తుమ్మలకుంట్లపల్లిలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 608 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, మన పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తులను భద్రపరచడం కోసమే కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. రైతుల భూ హక్కులను కాపాడటంతో పాటు వారి ఆస్తులకు చట్టపరమైన భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందన్నారు. దేశంలోనే అత్యధికంగా సామాజిక పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూ.51 వేల కోట్లకు పైగా సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చిందన్నారు. ఆమడగూరు మండలంలో అతి పెద్ద రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుండటంతో ఈ ప్రాంతానికి ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులు, రెండు రిజర్వాయర్లను హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలతో నింపి వ్యవసాయ రంగాన్ని సస్యశ్యామలం చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అక్కడే రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త అనారోగ్యంతో బాధపడుతున్న గౌస్ పీరాను పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని కొంత ఆర్థిక సహాయాన్ని అందించి వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస రెడ్డి, ఎంపీడీఓ శివ ప్రసాద్ రెడ్డి, ఆమడ గూరు మండల కన్వీనర్, సొసైటీ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సర్పంచ్ శ్రీదేవి, రవీంద్రనాయుడు, అంజనప్ప, జనార్దనరెడ్డి, ముసలరెడ్డి, గంగినాయుడు, వెంకటేష్ నాయుడు, లక్ష్మీనారాయణ రెడ్డి, సోమశేఖర్, భాషా, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ భరత్, రెవెన్యూ అధికారులు , రైతులు,కూటమి పార్టీల నాయకులు కృష్ణమూర్తి, ఇర్ఫాన్, కొండె ఈశ్వరయ్య, సునీల్, అరుణ్ సికిందర్, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# నేరాల అడ్డుకట్టకు నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 08:** జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడం, ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడం లక్ష్యంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ముఖ్యమైన ప్రాంతాలు, జనసమ్మర్ధం ఎక్కువగా ఉండే ప్రదేశాలు, సున్నిత ప్రాంతాలు, ఉత్సవాలు జరుగుతున్న ప్రాంతాలు మరియు ప్రజలు అధికంగా సంచరించే ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారు. అనుమానాస్పద కార్యకలాపాలను ముందుగానే గుర్తించి నేరాలను అరికట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం రాత్రి హిందూపురం రూరల్ సీఐ కె.జనార్ధన్ తన సిబ్బందితో కలిసి హిందూపురం పట్టణంలోని పలు ప్రాంతాల్లో నైట్ విజన్ డ్రోన్ కెమెరాల సహాయంతో ప్రత్యేక నిఘా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల భద్రతకు భంగం కలిగించే అంశాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించారు.డ్రోన్ నిఘా ద్వారా నేరాలను ముందుగానే గుర్తించి అడ్డుకోవడం, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడం, ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడం మరియు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే ప్రజలు తమ పరిసరాల్లో ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే డయల్-100 లేదా 112 నంబర్లకు సమాచారం అందించి పోలీస్ శాఖకు సహకరించాలని ఎయిర్‌పోర్ట్ సీఐ బొజ్జప్ప విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని, ఈ క్రమంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తెలిపారు.

# స్థానిక ఎన్నికల సన్నద్ధత పై ఎమ్మెల్యే దిశా నిర్దేశం

**కదిరి జూన్ 8 మనం న్యూస్:** రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై ,పార్టీ శ్రేణులకు సోమవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు మండల కన్వీనర్లు మాజీ సర్పంచులు కౌన్సిలర్లు బూతు యూనిట్



ఇన్‌చార్జిలతో యస్ ఐ ఆర్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ , ఎస్ ఐ ఆర్ విధివిధానాలు, బాధ్యతలు, అమలు ప్రక్రియపై సవివరంగా వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యాచరణ, ఎన్నికల సన్నద్ధత, ఓటరు జాబితాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కలిపించడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, ప్రజలతో మరింత మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ పర్వీన్ భాను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి పట్టణ డైమండ్ ఇర్ఫాన్. కేయస్ బహుద్దీన్ మండల కన్వీనర్లు హరి రెడ్డి శేఖర్ రెడ్డి రాజశేఖర్ ప్రసాద్ శ్రీరాములు నాయుడు శంకర నాయకులు రాజశేఖర్ బాబు అనిల్ కుమార్ రెడ్డి గంగయ్య నాయుడు రాజేంద్ర భార్గవ మాజీ సర్పంచులు భాస్కర గంగులప్పా మాజీ కౌన్సిలర్లు ఇస్మాయిల్ ఆల్ఫా ముస్తఫా మహబూబ్ బాషా పిచ్చిలి శంకర బొబ్బిలి రవి క్లస్టర్,యూనిట్ ఇంచార్జ్ణు,మండల పార్టీ ,పట్టణ కమిటి నాయకులు జావిద్ హైదర్ పాల్గొన్నారు.

# వృద్ధులు, వికలాంగులు, మహిళల ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత

**-80 అర్జీల స్వీకరణ - చట్ట పరిధిలో న్యాయం చేస్తాం**

**- ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ కట్టుబడి ఉంది**

**- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**



**పుట్టపర్తి, జూన్ 8 మనం న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, మహిళల ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇచ్చి చట్ట పరిధిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మొత్తం 80 ఫిర్యాదులను స్వీకరించి, సమస్యల స్వరూపాన్ని తెలుసుకుని సంబంధిత అధికారులకు తగిన



ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమానికి హాజరైన వృద్ధులు, వికలాంగుల ఇబ్బందులను గుర్తించిన ఎస్పీ స్వయంగా వారి వద్దకు వెళ్లి ఫిర్యాదులను పరిశీలించారు. వారికి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత పోలీసు అధికారులకు పంపించి సమగ్ర విచారణ అనంతరం చట్టపరంగా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. భూ వివాదాలు, ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, భార్యాభర్తల మధ్య విభేదాలు, మోసాలు తదితర సామాజిక సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు అందినట్లు చెప్పారు.ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిశీలించి చట్టబద్ధమైన పరిష్కారం అందించేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, ఐపీఎస్, ఎయిర్‌పోర్ట్ సీఐ బొజ్జప్ప, డీటీఆర్‌బీ సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలోకి పలువురు చేరిక

**- సమష్టి కృషితో పార్టీని బలోపేతం చేయాలి...**

**- బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి**



**కదిరి రూరల్ జూన్ 8 మనం న్యూస్:** పట్టణంలోని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కదిరి నియోజక వర్గానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు కార్య కర్తలు సోమవారం ఆయన నివాస గృహంలో బిజెపిలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజ లకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కూట మి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు బిజెపి పార్టీలో చేరడానికి ముగ్గు చూపుతున్నారని బిజెపి బలోపేతం కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషితో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్ని కల్లో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి గెలుపే లక్ష్యంగా పనిచేయాల న్నారు. కదిరి పట్టణం , కదిరి రూరల్ మండలాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ



సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీలో చేరారన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లికి చెందిన వెంకట నారాయణరెడ్డి, కదిరి పట్టణానికి చెందిన వెంకటరెడ్డి, కుటాగుళ్లకు చెందిన మహిళా నేత నాగేశ్వరి, పట్టణంలో ప్రముఖ వైద్యులు జ్ఞానేశ్వర్ మైనారిటీ వర్గానికి చెందిన పలువురు నాయకులు తమ అనుచరులతో కలిసి దాదాపు 300 మంది బీజేపీ కండువాలు ధరించి అధికారికంగా పార్టీలో చేరారన్నారు. దేశ అభివృద్ధి, జాతీయవాద భావజాలం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరడం పార్టీపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు ఆయన హృదయపూర్వక స్వాగతం పలికి, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బీజేపీ రాష్ట్ర మైనార్టీ నాయకులు మైనుద్దీన్ జిల్లా నాయకులు రొద్దం ఉత్తమ్ రెడ్డి, బూదిలి సుదర్శన్, డి.ఎల్. ఆంజనేయులు, మేకల నాగార్జున, యువ మోర్చా నాయకులు ప్రతాప్, మైనారిటీ నాయకులు ఇంతియాజ్ అహ్మద్, రామచంద్రరెడ్డి, ఎర్రంశెట్టి రమేష్ బాబు, విడగొట్టు శ్రీనివాసులు, కుటాగుళ్ల సూర్యశేఖర్ రెడ్డి, నందిశెట్టి బాబు, తెలపాటి రవీందర్ నాయుడు, తిమ్మరాజు జనార్ధన్, మంజునాథ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.